లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా



ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక



లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా


కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్ : 63042 20819



ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:315 బుధవారం 7-1-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only




# టీమ్ వర్క్...

## బెటర్ రిజల్ట్స్... ఇవే అభివృద్ధి మంత్రం



- 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి
- విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం.. ట్రూ డౌన్ కు నాంది పలికాం
- సూర్యలంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- 14వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- కోట్ల పెట్టుబడులకు, 11,753 ఉద్యోగాలకు ఆమోదం
- ఏపీ ఐటీ ఇన్ఫ్రా కనెక్ట్ పోర్టల్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

**అమరావతి, జనవరి 06 లక్ష్యం న్యూస్**

2025వ సంవత్సరంలో టీమ్ వర్క్ తో చేయడం వల్లే పెట్టుబడుల్లో బెటర్ రిజల్ట్స్ సాధించామని... ఈ 2026లోనూ అదే ఉత్సాహంతో పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో వివిధ పెట్టుబడులను 14వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించింది. 14వ ఎస్ఐపీబీ సమావేశంలో మొత్తంగా 14 సంస్థలకు చెందిన రూ.19,391 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. దీంతో ఇప్పటి వరకు రూ.8,74,705 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, 8,35,675 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఎస్ఐపీబీ సమావేశం ప్రారంభం కాగానే మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చేయగలిగామని సీఎంతో చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పని చేశారు. గత ప్రభుత్వ



పాలనలో పోయిన బ్రాండ్ ఇమేజ్ రాష్ట్రానికి తిరిగి వచ్చి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. భారీ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి. గూగుల్, టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయి. ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ప్రజలపై భారాన్ని తగ్గించగలిగాం... సంతోషంగా ఉంది: సీఎం చంద్రబాబు**

"విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశాం. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించాం. రూ.4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ. 3.70కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. విద్యుత్ రంగంలో మనం చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయి. విద్యుత్ రంగంతోపాటు... వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయి. దావోస్ సదస్సుకు వెళ్లాం ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగాం... విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగాం. ఏపీకి గూగుల్ ఏఐ డేటా సెంటర్ తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారు. స్ప్రస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది... ఆ కిక్ కోసం అందరూ పని చేయాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలి."అని సీఎం సూచించారు.

**ఐ ల్యాండ్ టూరిజం అభివృద్ధిపై ఫోకస్**

"సూర్యలంక అత్యంత సురక్షతమైన బీచ్ ప్రాంతం. బీచ్ టూరిజంపై మాస్టర్ ప్లాన్ తయారు చేయండి. సూర్యలంక బీచ్ రిసార్ట్స్ బ్రాండింగ్ చేయండి. సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధి చేయాలి. 15 కిలోమీటర్ల మేర క్లీన్ బీచ్ ఫ్రంట్ ఉండాలి. కాలుష్య రహిత ప్రాంతంగా సూర్యలంక బీచ్ ఫ్రంట్ ఉండాలి. సూర్యలంకతో పాటు సూళ్లూరు పేట వద్ద ఉన్న చిన్ని చిన్న ద్వీపాలను కూడా బీచ్ టూరిజం కింద అభివృద్ధి చేయవచ్చు. మాల్దీవ్స్ తరహాలో ఐ ల్యాండ్ టూరిజం తయారు చేసుకోవాలి. 25 వేల గదులు నిర్మించగలిగితే పర్యాటకుల్ని ఆకర్షించవచ్చు. టూరిజం కార్పోరేషన్ మరింత బలోపేతం కావాలి. సూర్యలంక ఏపీటీడీసీ రేటింగ్ పెరగాల్సిన అవసరం ఉంది. రాబోయే 15 ఏళ్లలో వెయ్యి కోట్ల ఆదాయం టూరిజం కార్పోరేషన్ కు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. పాపికొండలు-పోలవరం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టండి. కోనసీమ, పులికాట్, విశాఖ క్లస్టర్లు అత్యద్భుత పర్యాటక క్లస్టర్లుగా తయారవుతాయి. అనంతపురం నుంచి గండికోట వరకూ టూరిజం క్లస్టర్లలో కూడా పర్యాటకానికి అవకాశం ఉంది. తిమ్మమ్మ మర్రిమాను అతిపెద్ద మర్రిచెట్టు. గూగుల్ మ్యాపింగ్ చేయండి. ఈ చెట్టుకు 2 వేల ఏళ్ల చరిత్ర ఉంది. ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్, గండికోట ఉత్సవాలు, విశాఖ అరకు ఉత్సవ్, సీ టూ స్కై, ఏపీ ట్రావెల్ మార్ట్ లను ఘనంగా నిర్వహించండి. విశాఖ, అమరావతికి హోటళ్లు, ఆస్పత్రులు విద్యా సంస్థలు వచ్చేలా చూడండి. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలకు మాన్సాస్ ట్రస్ట్ తన భూములను విరాళంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయండి." అని సీఎం చెప్పారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో రైతులకు మేలు**

"మరిన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తిరుపతి ప్రాంతానికి రావాల్సి ఉంది. అప్పుడే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. వివిధ రకాల వెరైటీలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తులు గ్లోబల్ మార్కెట్లకు వెళ్లాలి. వాల్యూ అడిషన్ జరిగితేనే రైతులకు గరిష్ట ప్రయోజనం దక్కుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలతో సమావేశం ఏర్పాటు చేయండి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీ ఛాంపియన్ కావాలి. ప్రస్తుతం రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. భవిష్యత్తులో ఉద్యాన ఉత్పత్తులు పెద్ద ఎత్తున పండే అవకాశం ఉంది.

## భోగాపురంపై వైసీపీ క్రెడిట్ చోరీ రాజకీయాలు

**మంగళగిరి లక్ష్యం న్యూస్**

- ఎస్పీవీని ఏర్పాటు చేయడం నుండి కీలకమైన పర్యావరణ అనుమతులు వరకు అన్ని అనుమతులు తెచ్చింది చంద్రబాబే
- కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి క్రెడిట్ ను నిసిగ్గుగా వైసీపీ తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది
- జగన్‌కు ఉన్నది క్రిమినల్ క్రెడిట్ చరిత్ర.. దాన్ని ఎవరూ చోరీ చేయలేరు
- చంద్రబాబుకు ఉన్నది డెవలప్‌మెంట్ క్రెడిట్.. ఫేక్ ట్వీట్‌లతో దాని దరిదాపులకు కూడా జగన్ చేరలేడు
- 2026 జూన్ నెలలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు సహకారంతో ఉత్తరాంధ్ర కల సాకారం కానుంది

**--- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్**



**మంగళగిరి లక్ష్యం న్యూస్** భోగాపురంపై వైసీపీ క్రెడిట్ చోరీ రాజకీయాలు చేస్తుందని, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి క్రెడిట్ ను నిసిగ్గుగా వైసీపీ తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన భోగాపురం నిర్మాణానికి అంకురార్పణ నుండి ప్రారంభం వరకు అంతా చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబే అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భోగాపురం ఎయిర్‌పోర్టుతో తమకు ఏ మాత్రం సంబంధం లేకపోయినా, అంతా తామే చేశామన్నట్లు వైసీపీ నేతలు బిల్డప్‌లు కొట్టడం హాస్యాస్పదం. ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని తమ ఖాతాలో వేసుకోవాలన్న ప్రయత్నమే వైసీపీ రాజకీయ ధోరణి. ఆధారాలు లేకుండా క్రెడిట్ మొత్తం మాకే దక్కుతుందని నిస్సిగ్గుగా చెప్పడం క్రెడిట్ చోరీకి పరాకాష్ట. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అంకురార్పణ చేసిన ఘనత పూర్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే" అని స్పష్టం చేశారు. ఈ జీవోలు, కేంద్ర ప్రభుత్వ అనుమతులపై చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా?"2015 ఫిబ్రవరి 19న బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ ఎయిర్ షోలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, నాటి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతి రాజు (ప్రస్తుత గోవా గవర్నర్), కేంద్రమంత్రి సుజనా చౌదరి పాల్గొని, భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అధికారికంగా చంద్రబాబు

## వైయస్ జగన్ శ్రమ ఫలితమే 'భోగాపురం'

**మచిలీపట్నం: లక్ష్యం న్యూస్**



ముఖ్యమంత్రి చంద్రబాబు చరిత్ర అంతా అసత్యాలు, బురిడీ, మాయమాటలు చెప్పటమేనని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) మండిపడ్డారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కష్టం, ఆలోచన, శ్రమతోనే భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం జరిగిందని స్పష్టం చేశారు. చంద్రబాబు భోగాపురం ఎయిర్‌పోర్టు కట్టారని కేంద్రమంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ట్రైఎల్ రన్ అనంతరం ప్రెస్ మీట్‌లో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రామ్మోహన్‌నాయుడు దేశం మొత్తం సిగ్గుపడి తలవంచుకునేలా ఇండిగో వ్యవహారంలో దొరికిపోయారని ఎద్దేవా చేశారు. అసలు భోగాపురం ఎయిర్‌పోర్టుకు, చంద్రబాబుకు ఏం సంబంధం? అని సూటిగా ప్రశ్నించారు. సోమవారం మచిలీపట్నంలోని పార్టీ కార్యాలయంలో పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే.. ಬ చంద్రబాబు 15 వేల ఎకరాల్లో భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మిస్తామంటూ మభ్యపుచ్చి, చివరకు ఒక ఎకరా కూడా చేతికి రాకుండానే గతంలో అధికారంలో ఉండగా ఎన్నికల ముందు 2019 ఫిబ్రుమురి 14వ తేదీన రాయి వేశారు. ఇదే రీతిలో డ్రామాలాడుతూ బందరు పోర్టుకు 2019 మార్చిలో శంకుస్థాపన చేశారు. వైఎస్ జగన్ పటిష్ట ప్రణాళికా, చర్యలతో ఏడాదిలో బందరు పోర్టు నిర్మాణం పూర్తవుతున్న నేపథ్యంలో అది కూడా తామే కట్టామని చంద్రబాబు మాయమాటలు చెబుతున్నారు.నిజానికి గత ప్రభుత్వంలో మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 2,200 ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి చిత్తశుద్ధితో భూసేకరణ పూర్తి చేశారు. నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద నగదు చెల్లించి వారికి కాలనీలు కూడా ఏర్పాటు చేసిన తరువాతే 2023లో శంకుస్థాపన చేశారు. అంతేకాదు.. వైజాగ్ ఎయిర్‌పోర్టు నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆరు లేన్ల రహదారి ఎన్‌హెచ్16ని కలిపే విధంగా నిర్మించాలని, అందుకు రూ.6,600 కోట్లు మంజూరు చేయాలని ఆ సమయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరి అందుకు ఒప్పించారు.

## వైసీపీకి పీవీఎన్ మాధవ్ కౌంటర్

### - భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత కూటమిదేనన్న పీవీఎన్ మాధవ్

**అమరావతి, జనవరి 06 లక్ష్యం న్యూస్**

ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఘనత తమదేనంటూ వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ఆ ఎయిర్‌పోర్ట్ ఘనత నూటికి నూరు శాతం కూటమి ప్రభుత్వానిదేనని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆయన మంగళవారం నాడు విశాఖపట్నంలో స్పష్టం చేశారు.గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకాన్ని సృష్టించి, సంపదను నాశనం చేసిందని మాధవ్ ఆరోపించారు. ఇప్పుడు అన్నీ తామే చేశామని చెప్పుకోవడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని విమర్శించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు వల్ల ఉత్తరాంధ్రకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ విషయాన్ని వైసీపీ నేతలు కూడా స్వాగతించాలని ఆయన కోరారు.ఇదే సందర్భంగా రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టుల గురించి కూడా మాధవ్ మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి సమస్యల పరిష్కారానికి ట్రైబ్యునల్స్ ఉన్నాయని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా కొన్ని కొత్త ప్రాజెక్టులను ప్రకటించిందని, పాత ప్రాజెక్టులను పూర్తిచేయడంపై దృష్టి పెట్టిందని తెలిపారు. హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి కుప్పం వరకు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే పురుషోత్తపట్నం పనులు పూర్తిస్థాయిలో మొదలవుతాయని, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే ఏపీ సమగ్రాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని మాధవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# జాబ్ క్యాలెండర్‌కు దిక్కులేదు: షర్మిల

**అమరావతి, జనవరి 06 లక్ష్యం న్యూస్**

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీని నెరవేర్చకుండా నిరుద్యోగ యువతను ఘోరంగా వంచిస్తున్నారని షర్మిల మండిపడ్డారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదని, యువతను దగా చేసిన 'దగా క్యాలెండర్', హామీని అపహాస్యం చేసిన 'జోక్ క్యాలెండర్' అని ఆమె అభివర్ణించారు. సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదంటూ ట్వీట్ చేశారు.ఆమె సోషల్ మీడియాలో స్పందిస్తూ, "గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు జాబ్ క్యాలెండర్ పేరుతో యువత చెవుల్లో పూలు పెడితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా క్యాలీఫ్లవర్లు పెడుతోంది" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2025 జనవరి 1న ఇస్తామన్న క్యాలెండర్ ఏమైందని, ఇప్పుడు రెండో ఏడాది కూడా దాని ఊసెత్తకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల ముందు ఉద్యోగాల పేరుతో ఆశ చూపి, భారీగా ఓట్లు దండుకుని, ఇప్పుడు వారి జీవితాలతో చెలగాటమాడటం ప్రభుత్వానికి తగదని హితవు పలికారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగ యువత జాబ్ క్యాలెండర్ కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం ఉన్న ఆస్తులు అమ్ముకుని మరీ కోచింగ్ సెంటర్లకు వేలకు వేలు ఫీజులు చెల్లిస్తున్నారని, ప్రభుత్వం నుంచి స్పష్టత లేక వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో కలిపి సుమారు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు అంచనా ఉందని, అయినా ప్రభుత్వం వాటి భర్తీపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని నిలదీశారు.'ఇదిగో, అదిగో' అని ఊరించడం మానుకుని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాల భర్తీకి తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని రాష్ట్ర నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం విఫలమైతే, కాంగ్రెస్ పార్టీ యువత పక్షాన నిలబడి పోరాడుతుందని హెచ్చరించారు.

## ఓఎన్జీసీ గ్యాస్ బ్లోఅవుట్...

**మలికిపురం, లక్ష్యం న్యూస్** కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలోని ఓఎన్‌జీసీ బావిలో చెలరేగిన మంటలు రెండో రోజు కూడా అదుపులోకి రాలేదు. సోమవారం మధ్యాహ్నం మోరి-5 బావిలో రిపేర్ పనులు చేస్తుండగా అధిక పీడనంతో గ్యాస్, ముడి చమురు బయటకు చిమ్మి ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనతో సమీప గ్రామాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది.ఓఎన్‌జీసీ సాంకేతిక నిపుణులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అంతర్జాతీయ నిపుణుల సహాయం కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రమాద స్థలాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకుని, బావిని చల్లబరిచే పనులు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతానికి నీరు, మట్టితో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు రెండు లారీల్లో కూలెంట్ ను తీసుకువస్తున్నారు. దీని సాయంతో మంటలు ఆర్పడంలో పురోగతి కనిపిస్తుందని భావిస్తున్నారుకోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా ఘటనా స్థలంలోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా ఇరుసుమండ, మోరి గ్రామాలకు చెందిన సుమారు 500 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి భోజనం, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## అబద్ధపు హామీలు ఇచ్చే చంద్రబాబు లాంటి వారిని జైల్‌కు పంపాలి



**నెల్లూరు: లక్ష్యం న్యూస్**

అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసే చంద్రబాబు లాంటి నేతలను జైలుకు పంపాల్సిన అవసరం ఉందని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్‌కే రోజా స్పష్టం చేశారు. అక్రమ కేసులు బనాయించి వైయస్ఆర్‌సీపీ నేతలను, కార్యకర్తలను వేధించడం కూటమి ప్రభుత్వ విధానమైందని మండిపడ్డారు. పిన్నెల్లి సోదరులను తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుకు పంపడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని ధ్వజమెత్తారు.నెల్లూరు సెంట్రల్ జైలులో మాజీ ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డిని మాజీ మంత్రి ఆర్.కే. రోజా పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.కూటమి పాలనలో రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని రోజా అన్నారు. టీడీపీ వ్యక్తులు వాళ్లలో వాళ్లే చంపుకున్నారని స్వయంగా ఎస్పీ చెప్పారని గుర్తు చేశారు. అక్రమ కేసులు బనాయించి పిన్నెలి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడిని జైలుకు పంపడం దుర్మార్గమని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో "రెడ్ బుల్ రాజ్యాంగం" నడుస్తోందని, పోలీస్ శాఖ ఖాకీ చొక్కా విప్పి పసుపు చొక్కా వేసుకుందని మండిపడ్డారు.వైయస్ఆర్‌సీపీ హయాంలో తప్పుడు కేసులు, రాజకీయ వేధింపులు లేవని స్పష్టం చేసిన రోజా, తిరిగి తమ ప్రభుత్వం వచ్చాక జరిగిన అన్యాయాలకు లెక్క తీర్చుతామని హెచ్చరించారు. అధికారులు నేతలకు, ముఖ్యంగా లోకేష్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో గంజాయి, మహిళలపై దాడులు, హత్యా రాజకీయాలు పెరిగాయని, నచ్చిన వారిపై తప్పుడు కేసులు మోపడం కూటమి విధానమైందన్నారు.కేంద్ర క్రైమ్ ర్యాంకింగ్‌లో రాష్ట్రానికి 36వ స్థానం రావడం సిగ్గుచేటని, రాష్ట్ర పరువును గంగపాలు చేశారని దుయ్యబట్టారు. అభివృద్ధి శూన్యం, సంక్షేమం జీరోగా ఉందని, ఇప్పటికే రూ.3 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఆపివేయించామని రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని, హైదరాబాద్‌లో చంద్రబాబు ఆస్తులు కాపాడుకోవడానికే రాయలసీమకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. ఈ అన్యాయం జరుగుతుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బోగాపురం ఎయిర్‌పోర్ట్ విషయంలో క్రెడిట్ చోరీ జరిగిందని, ఎన్నికల ముందు శిలాఫలకాలు వేయడం తప్ప చంద్రబాబుకు ఇంకేమీ తెలియదన్నారు. జగన్ హయాంలోనే నిర్మాణం జరుగుతుందని +వీ= సంస్థ తెలిపిందని గుర్తు చేశారు. రామ్‌మోహన్ నాయుడు మాటల్లో హీరో కానీ పనిలో జీరో అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు లాంటి అబద్ధపు హామీలు ఇచ్చే నేతలను జైలుకు పంపాల్సిందేనని అన్నారు. పిన్నెలి రామకృష్ణారెడ్డి కుటుంబానికి వైయస్ఆర్‌సీపీ అండగా ఉంటుందని ఆర్.కే. రోజా స్పష్టం చేశారు.

# పల్లెల్లో ఆరోగ్య నిలయాలు...అందుబాటులో వైద్యసేవలు.

## -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు





ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, (లక్ష్యం ప్రతినిధి,) 06.01.2026.పల్లెల్లో ఆరోగ్య నిలయాల నిర్మాణంతో వైద్యసేవలు అందుబాటులోకి తేవడంతో పాటు ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు గ్రామంలో రూ.36లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం (హెల్త్ సెంటర్) నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను సాధించడం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడమే ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ప్రధాన లక్ష్యమన్నారు. రూ.9.35 కోట్లతో నియోజకవర్గంలో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో భవనం పూర్తి చేయాలని ఆదేశించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో గుడివాడ ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారు

## :ఎమ్మెల్యే వెనిగండ్ల రాము







**- రూ.23 లక్షలతో అభివృద్ధి చేసిన రైతు బజార్ ను... పునర్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాము**

**-దుర్భర స్థితిలో ఉన్న రైతు బజార్...రైతులు, ప్రజలకు సౌకర్యవంతంగా అభివృద్ధి చేశాం...**

**- పరిశుభ్రతకు రైతులందరూ ప్రాధాన్యతనివ్వాలి....**

**- సమస్యలు ఉంటే రైతులు నేరుగా తన దృష్టికి తీసుకురండి....**

**- అందరం కలిసి స్వచ్ఛ గుడివాడను సాధించుకుందాం...**

**గుడివాడ డిసెంబర్ 06 లక్ష్యం న్యూస్:** కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో గుడివాడ ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రాధాన్యత ప్రకారం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రూ.23 లక్షల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్న.... గుడివాడ రైతు బజార్ ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పునర్ ప్రారంభించి, కూటమి నేతలతో కలిసి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం రైతు బజార్ లోని దుకాణాల వద్దకు వెళ్లి రైతులతో, ఎమ్మెల్యే రాము ముఖాముఖిగా మాట్లాడారు. సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించిన ఎమ్మెల్యే, రైతు బజార్లో శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము మాట్లాడారు.... టిడిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతు బజార్ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం సర్వ వ్యవస్థలతో పాటు, రైతు బజార్లను కూడా నాశనం చేసిందన్నారు. గుడివాడ రైతు బజార్ అయితే మరి దుర్భర స్థితిలోకి జారుకుందని, చిన్నపాటి వర్షానికి ఇక్కడ పరిస్థితులు అధ్వాన్నంగా ఉండేవన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న రైతు బజార్ పరిస్థితుల కారణంగా రైతులు, కొనుగోలుదారుల కష్టాలు వర్ణనాతీతామని ఎమ్మెల్యే రాము అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో సమస్యలను పరిష్కరించడంలో భాగంగా, రైతు బజార్ లో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. అభివృద్ధి చేసుకున్న రైతు బజార్ పరిసరాలు, పరిశుభ్రంగా ఉండేలా రైతులందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అశుభ్ర వాతావరణం కలిగించిన, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని, అవసరమైతే దుకాణా లైసెన్సులు కూడా రద్దు చేస్తామని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతు బజార్ లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని, ఎమ్మెల్యే రాము సూచించారు. రైతు బజార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండలం అధ్యక్షుడు వాసే మురళి, జనసేన పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ , పంద్రాజు సాంబయ్య,కంచర్ల,సుధాకర్, కొడాలి రామరాజు, బిజెపి నాయకులు సురే గాంధీ అంగడాల సతీష్,.....రైతు బజార్ ఈవో అమీర్,మార్కెటింగ్ ఏడి నిత్యానందం , మార్కెటింగ్ ఎవ బి ఎస్ ఆర్ కే ప్రసాద్.....టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, గుత్త చంటి, సయ్యద్ జబీన్, ముల్లపూడి రమేష్ చౌదరి, గోకవరపు సునీల్ , సింగవరపు ప్రభాకర్,మెరుగుమల బ్రమ్మయ్య, అల్లాడ శ్రీనివాస్,నేరుసు కాశి, మరీదు రోహిణి, సిరిపురపు తులసీరాణి, యార్లగడ్డ సుధారాణి,కొల్లు రమ్య, మాదాల సునీత, జయశ్రీ, మెటరా, గొర్ల శ్రీలక్ష్మి,మల్లికా బేగం,లోయ విజయ్ ,బొంబాయి శ్రీను, రెడ్డి షణ్ముఖ , దేవాది నాగేశ్వరరావు, పొట్లూరి కృష్ణారావు, షేక్ జానీ, రెడ్డి అప్పారావు,వంగపండు ఆదినారాయణ, పైడిముక్కల వంశీ, పలువురు రైతులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్లెమింగో ఫెస్టివల్ కు ఆహ్వానం పలుకుతూ కళాశాల విద్యార్థులచే భారీ ర్యాలీ

## - ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ.



**లక్ష్యం న్యూస్( సూళ్లూరుపేట) జనవరి-06**
తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ప్రతి ఏటా నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ పండుగకు ఈ నెల 10,11 తేదీలలో ఆహ్వానం పలుకుతూ కాలేజీ విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మరియు పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొని ఫ్లెమింగో ఫెస్టివల్ పండుగకు అందరిని ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పక్షుల యొక్క జీవవైవిధ్యాన్ని తెలియపరిచేందుకే ఈ పండుగను జరుపుకుంటున్నామని, ఫ్లెమింగో ఫెస్టివల్ పండుగకు సూళ్లూరుపేట, అట్టకాని తిప్ప, శ్రీ సిటీ,ఇరకం, నేలపట్టు, బీవీ పాలెం, ఉబ్బలమడుగు, తదితర ప్రాంతాలలో పర్యాటకులు వెళ్లి ఆహ్లాదకరంగా గడిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, రెండు రోజులు జరిగే ఈ ఫెస్టివల్ లో ప్రతిరోజు సాయంత్రం సూళ్లూరుపేట కాలేజీ గ్రౌండ్ నందు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ తిలకించాలని, ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమానికి కమిటీ సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరు కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# పండగల్లో పస్తులు మున్సిపల్ కార్మికుల ఆవేదన






మచిలీపట్నం జనవరి 6 లక్ష్యం న్యూస్

మచిలీపట్నం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు వారి యొక్క నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మోదుమొడీ రామారావు మాట్లాడుతూ కార్మికులకే మూడు నెలలు నుండి నాలుగో నెల జలబడిన వేతనాలు అందలేదని గత కొంతకాలంగా మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్నటువంటి కాంటాక్ట్ కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని ఒక పక్క చూస్తే సంక్రాంతి పెద్ద పండుగ వస్తున్న నేపథ్యంలో కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఇప్పటికైనా అధికారులు చదవచేసి వారికి బకాయి పడ్డ వేతనాలను తత్వమే అందించాలని డిమాండ్ చేశారు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ గత మూడు నెలలుగా మున్సిపల్ కార్మికులకు జీతాలు అందని పరిస్థితి మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి వారందరూ కూడా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే ప్రభుత్వాలు మారిన మున్సిపల్ కార్మికుల పరిస్థితులు మాత్రం మారే పరిస్థితి కనిపించడం లేదు ఎవరు అధికారంలోకి వచ్చిన మేము రాగానే మిమ్మల్ని పర్మినెంట్ చేస్తాము మీ జీతాలు పెంచుతామని అధికారంలోకి వచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాకు కనీసం జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా కనిపించట్లేదు గత కొంతకాలంగా పండగ పండుగల రోజుల్లో చేతుల్లో జీతాలు అందక పండగలు కూడా చేసుకునే పరిస్థితులు . ఈ విషయమై గతంలో కలెక్టర్ గారి దృష్టికి కూడా తీసుకుని వెళ్ళినాము అయినను ఈ పరిస్థితి ఏమీ మారలేదు జనవరి ఒకటో తారీకు న్యూ ఇయర్ అని చెప్పే డిసెంబర్ 31 నే వికలాంగు వృద్ధాప్య వితంతు పెన్షన్లు పంపిణీ చేశారు మరి సంవత్సరం పొడుగుట ఎండకు ఎండి వానకు తడిసి చలికి వనికి రోగాలు రొష్టులతో ప్రజలకు సేవ చేసే మున్సిపల్ కార్మికులు మాత్రమే కనిపించడం లేదా అని అన్నారు ఉదయం లేచి డ్యూటీలకు రావాలంటే ఆటోలకు గాని బల్లకు ఆయిల్ గాని రోజుకు 100 రూపాయలు లేనిదే నిధులకు వచ్చే పరిస్థితి లేదు అటువంటి పరిస్థితుల్లో మూడు నెలలుగా జీతాలు అందకపోతే కార్మికుల పరిస్థితి ఏంటి అని అన్నారు ఇప్పటికైనా అధికారులు పాలకులు దీని దృష్టిలో పెట్టుకొని సకాలంలో వేతనాలు అందేలాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సిఐటియు నాయకులు బోర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత కొంతకాలంగా మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేసినటువంటి కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని ఎన్ని మార్లు అధికారులు చెట్టు తిరిగినా కూడా సకాలంలో జీతాలు అందించే పరిస్థితి లేదన్నారు గతంలో కూడా వినాయక చవితి దసరా సమయాల్లో కూడా కార్మికులకు జీతాలు అందించలేదని ఇది ఆనవాయితీగా మారిపోయింది మచిలీపట్నంలో అని అన్నారు ఇప్పటికైనా ఇప్పటికైనా కార్మికుల సమస్యలపై అధికారులు దృష్టి పెట్టి వారికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తాటిపర్తి రామకృష్ణ యర్రంశెట్టి శ్రీమన్నారాయణ భూపతి శివ దుర్గాప్రసాద్ సంధ్యారాణి వీరమ్మ దుర్గమ్మ రవణమ్మ వెంకటేశ్వరమ్మ ఆదిలక్ష్మి ఇతర కార్మికులు పాల్గొన్నారు

# పులిగడ్డ -వేకనూరు రోడ్డుకు

## రూ.కోటీ 53 లక్షలు మంజూరు

## -అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్




అవనిగడ్డ: పులిగడ్డ -వేకనూరు రోడ్డుకు రూ.కోటీ 53 లక్షలు మంజూరు అయినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం తెలిపారు. స్టేట్ హైవేల అభివృద్ధిలో భాగంగా గుడివాడ - చల్లపల్లి - టీ.కొత్తపాలెం స్టేట్ హైవేలో అవనిగడ్డ మండలం పులిగడ్డ నుంచి వేకనూరు వరకు 49.6 కిలోమీటర్ నుంచి 58వ కిలోమీటర్ వరకూ 8.400 కిలోమీటర్ల పొడవున ఇంప్రూవ్మెంట్ (అభివృద్ధి) పనులకు ప్రభుత్వం రూ.కోటీ 53 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.











కృష్ణా : గన్నవరం( విమానాశ్రయం) మారిషస్ దేశ అధ్యక్షుడు గౌరవ ధరంభీర్ గోకుల్ జిసిఏస్కె గారికి గన్నవరం విమానాశ్రయంలో వీడ్కోలు పలుకుతున్న రాష్ట్ర పర్యాటక శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు శ్రీ కందులు దుర్గేష్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీ డీ.కే బాలాజీ గారు జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు

# చల్లపల్లి కేడీసీసీ బ్యాంకు వద్ద సహకార సంఘాల ఉద్యోగులు ధర్నా



**చల్లపల్లి జనవరి 6 లక్ష్యం న్యూస్**
సహకార సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని చల్లపల్లి కేడీసీసీ బ్యాంకు వద్ద సహకార సంఘాల ఉద్యోగులు మంగళవారం ధర్నా నిర్వహించారు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు సహకార సంఘాల ఉద్యోగులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా సహకార సంఘాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సహకార సంఘాల ఉద్యోగులు ఆందోళన బాట పట్టిన విషయాన్ని గుర్తు చేశారు ఇప్పటికీ కొన్నిసార్లు సమస్యలపై ఆందోళన చేపట్టి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు కానీ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు క్రింది స్థాయి నుండి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి లో ఆందోళన చేపట్టి సమస్యలను ప్రభుత్వం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఉపయోగం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు న్యాయమైన సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని విమర్శించారు ఒక ప్రక్కన ఉద్యోగులు సిబ్బంది నిరవధిక ఆందోళన చేపడుతుంటే ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కరించడానికి పూనుకోకపోవడం బాధాకరమన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో సహకార సంఘాల ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర నాయకులు సిహెచ్ రవికుమార్ కృష్ణారావు చక్రపాణి శ్రీనివాసరావు రమేష్ నాగేశ్వరరావు లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో గల విశ్రాంతి భవనాన్ని తిరిగి ప్రారంభించాలి



**మచిలీపట్నం జనవరి 6 లక్ష్యం న్యూస్**
అధికారులు రోగుల పట్ల విజ్ఞతతో మెలుగుతూ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న విశ్రాంతిభవనాన్ని మరలా ప్రారంభించాలనికృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సేకు బోయిన సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. స్థానిక ఈడేపల్లి లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం లో మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరోగులకు సౌకర్యార్థం 10- 12- 2020లో మెగాస్టార్ చిరంజీవి రాజ్యసభ సభ్యుడుగా ఉన్న సమయంలో 20 లక్షల వ్యయంతో ప్రస్తుతం ఉన్న సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో విశ్రాంతి భవనాన్ని నిర్మించడం జరిగింది,ఎంతో మంది చికిత్స కోసం ఆస్పత్రికి చేరుకోగా వారికి సహాయర్థం ఎవరో ఒకరు వస్తారు. వారు ఇబ్బంది పడకుండా ఉండడం కోసం ఆ భవన నిర్మించడం ఆనాడు జరిగింది,రోగి తరపున వచ్చిన బంధువులు భోజనాలు చేయడానికి విశ్రాంతి తీసుకోవడానికి సౌకర్యార్థం ఆ భవనాన్ని నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. దాన్ని ప్రస్తుతం ల్యాబ్ కింద వాడుకోవడం చాలా దారుణమనిప్రస్తుతం రోగుల కోసం వచ్చేవాళ్ళు విశ్రాంతి తీసుకోవడానికి ఆ ప్రాంతంలో ఏ విధమైన సౌకర్యాలు లేవు దానివల్ల వచ్చిన రోగుల బంధువులు నానా ఇబ్బందులు పడాల్సి అనే ఆవేదన వ్యక్తం చేశారు. 20 లక్షల వ్యయంతో ఆనాడు మెగాస్టార్ చిరంజీవి ఎంపీ నిధుల్ని వెచ్చించగా నేడు పాలకవర్గం రోగి బంధువుల ఇబ్బందులను పట్టించుకోకుండా చూడడం చాలా దారుణం.రోగితరు బంధువులు విశ్రాంతిభవనం లేకపోవడం వల్ల ఎక్కడపడితే అక్కడ భోజనాలు చేసి ఆ ప్రాంతాన్ని అంతా ఇబ్బంది గురయ్యాలా చేస్తున్నారు? ఇబ్బందులు పడుతున్నారు,వాళ్ల ఇబ్బందులనుప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ దృష్టిలో ఉంచుకొని ఆ ల్యాబ్ ను ఖాళీ చేయించి రోగుల కు, రోగి బంధువులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఆవిడ పై ఉందని బీసీ సంక్షేమం తరఫున మా అభిప్రాయమని ఆయన అన్నారు.ప్రస్తుతం మన రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అయిన పవన్ కళ్యాణ్ దీనిపై దృష్టి సారించాలని నా విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జోగి శివ, భోగి రెడ్డి సుభాని, నిక్క రాధాకృష్ణ, బెల్లంకొండ రవి, బోయిన సాంబ, ఎం రామరాజు, చేయబోయిన కోటేశ్వరరావు, బోయిన రమేష్, ఎం గోపి తదితరులు పాల్గొన్నారు.

# మారిషస్ రిపబ్లిక్ దేశ అధ్యక్షుడును కలిసిన పలువురు ప్రముఖులు.

**మచిలీపట్నం : జనవరి 6 లక్ష్యం న్యూస్**

మారిషస్ రిపబ్లిక్ దేశ అధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జి సి ఎస్ కే కి గన్నవరం విమానాశ్రయంలో మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈనెల 3 వ తేదీన రాష్ట్రానికి అతిథిగా వచ్చిన మారిషస్ దేశాధ్యక్షులు, వారి కుటుంబ సభ్యులు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలలో 3 రోజుల పర్యటన ముగించుకొని గుంటూరు నుండి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాన్వాయిలో బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి చేరుకోగా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు కాసేపు విమానాశ్రయం రిజర్వు లాంజిలో కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. అంతకుముందే గోవా గవర్నర్ గౌరవ పూసపాటి అశోక్ గజపతిరాజు గన్నవరం విమానాశ్రయానికి చేరుకోగా రిజర్వు లాంజిలో వారితో మారిషస్ దేశాధ్యక్షులు కాసేపు ముచ్చటించారు. తదుపరి రిజర్వ్ లాంజ్ లో రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మారిషస్ దేశాధ్యక్షులతో కాసేపు ముచ్చటించారు. తదనంతరం తిరుపతికి వెళుతున్న మారిషస్ దేశాధ్యక్షులు, వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వీ. విద్యాసాగర్ నాయుడు నేతృత్వంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విజయవాడ ట్రాఫిక్ డిసిపి షరీనా బేగం ప్రముఖుల కాన్వాయ్కి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశారు. గుంటూరు నుండి కాన్వాయ్ ఇన్చార్జిగా ఏఆర్ డిఎస్పీ గాంధీ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మారిషస్ దేశ హై కమిషన్ కార్యదర్శి గీతాంజలి, ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్ రావు, విమానాశ్రయం డైరెక్టర్ ఎమ్ ఎల్ కె రెడ్డి, టర్మినల్ ఇన్చార్జ్ అంకిత్ జైస్వాల్, సిఎస్ఓ ధర్మేంద్ర, గుడివాడ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, గన్నవరం డిఎస్పి శ్రీనివాసరావు, మచిలీపట్నం పిటిసి ఇన్చార్జ్ డిఎస్పి శ్రీనివాసరావు, జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి గోపాలకృష్ణ, గన్నవరం తహసిల్దారు శివయ్య తదితర అధికారులు పాల్గొన్నారు



# వెనిజులా మీద అమెరికా దాడిని అందరూ ఖండించాలి సిపిఎం




**పెదకాకాని, జనవరి6. లక్ష్యం న్యూస్:**

వెనిజులా మీద అమెరికా దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని సిపిఎం మండలం కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. మంగళవారం పెదకాకాని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పెదకాకాని సుందరయ్య కాలనీ లో జరిగిన నిరసన ప్రదర్శన లో పాల్గొన్న శివాజీ మాట్లాడుతూ ప్రపంచ బందిపోటులా అమెరికా వెనిజులా మీద అమానుషంగా దాడి చేసి అక్రమంగా ఆ దేశ అధ్యక్షులు ముదురో వారి సతీమణిని అరెస్టు చేసి అమెరికాకు తరలించడం అన్యాయమన్నారు. ఒక సార్వభౌమత్వ దేశం మీద, అంతర్జాతీయ చట్టాలను తుంగలో తొక్కి, అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతో దురాక్రమణ చేయటం తప్పన్నారు. వెనిజులా దేశంలో ఉన్న ఆయిల్, గ్యాస్, బంగారం నిక్షేపాల మీద ఆశతో తప్పుడు ఆరోపణలతో ఈ దుర్మార్గానికి ఒడి కట్టారన్నారు. బడిత చేతిలో ఉన్నవాడిదే బర్రె అని ట్రంప్ అంటున్నారని, వెనిజులా మీద అర్ధరాత్రి పూట వైమానిక దాడులు చేసి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఈ అహంకర పూరితమైన వైఖరిని ప్రపంచ దేశాలు ఖండించాలని కోరారు. ముదురో ను విడుదల చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని ఉన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి బి బాబురావు, కే. సత్యనారాయణ,వుల్లంగుల శివయ్య, ఎస్ నీలాంబరం,బి. సాంబయ్య, కె. రాఘవయ్య, షేక్. మస్తానమ్మ,డి. లక్ష్మీకాంతమ్మ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# తెనాలిలో రోడ్డెక్కిన కూటమి రాజకీయం

- **ఆలపాటి ఫ్లెక్సీ తొలగింపుతో నల్ల బ్యాడ్జీలతో నిరసనకు దిగిన తెదేపా శ్రేణులు**
- **భారీగా మోహరించిన పోలీసులు**
- **లిమంత్రి మనోహర్ పై ఆరోపణలు**
- **బీటలు వారుతున్న కూటమి బలం**
- **నిశ్చేష్టులుగా పోలీస్, మున్సిపల్ అధికారులు**

తెనాలి జనవరి 6 (లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో ) తెనాలి కూటమి రాజకీయం రసకందాయంలో పడింది. మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఫ్లెక్సీ ని మున్సిపల్ అధికారులు తొలగించడంతో, తెలుగుదేశం పార్టీ నాయకులు ఒక్కసారిగా భగ్గుమన్నారు. తెలుగుదేశం పార్టీ ఉనికికి ప్రమాదం వచ్చే విధంగా, అధికారులను ఉపయోగించి, ఇలాంటి దుశ్చర్యలకు దిగుతున్నారని, మంత్రి మనోహర్ పై తెనాలి తెలుగుదేశం పార్టీ నాయకులు పరోక్ష ఆరోపణలు చేశారు. మంగళవారం స్థానిక వాహబ్ రోడ్లో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీల పార్టీ రాజేంద్రప్రసాద్ భారీ ఫ్లెక్సీలు మున్సిపల్ అధికారులు తొలగించారు. దీంతో ఆగ్రహోద్రులైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తొలగించిన ఫ్లెక్సీని యధావిధిగా తీసుకువచ్చి అక్కడ ఏర్పాటు చేశారు. మంత్రి మనోహర్ పై పరోక్ష ఆరోపణలు చేస్తూ, అధికారులను ఉసిగొలిపి, ఈ దుశ్చర్యకు దిగుతున్నారని, ఇది తమను కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన శిబిరంలో పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుదూస్ మాట్లాడుతూ మంత్రి మనోహర్ ను సమంత కష్టపడి, కూటమీ నాయకత్వాన్ని బలపరిచి, 48 వేల ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే, కృతజ్ఞత లేకుండా, వ్యవహరిస్తున్నారని, తమ మనోభావాలు గాయపరిచే ఇటువంటి దుశ్చర్యకు దిగడానికి తాము చేసిన పాపం ఏమిటని ఆయన నిలదీశారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు పసుపులేటి త్రిమూర్తులు మాట్లాడుతూ పార్టీ ఉనికి లేకుండా చేసే ఇటువంటి ప్రయత్నాన్ని, అడ్డుకోవడమే కాదని, పార్టీ ప్రతిష్టను నిలుపుకునేందుకు, ప్రతి చర్య ఉంటుందని,ఆయన హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు రావి కృష్ణమోహన్ (చిన్ని) మాట్లాడుతూ పార్టీని గత ఐదేళ్లలో అనేక కేసులు ఎదుర్కొని, కాపాడుకుంటూ వచ్చామని, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో తామంతా కూటమీ అభ్యర్థిని గెలిపించి, అధికారంలోకి తీసుకువస్తే, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తమ ఉనికి లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి చర్యలు మానుకో పోతే, ప్రతి చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన వ్యక్తం చేశారు. తెనాలి డిఎస్పి బి.జనార్ధన్ రావు నేతృత్వంలో, పట్టణ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా, పటిష్ట బందోబస్తు నిర్వహించారు. కానీ, మున్సిపల్ అధికారులు విధులు నిర్వహించలేక అయోమయంలో పడిపోయారు.



# అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉంచాలి



గుంటూరుజనవరి 6 (లక్ష్యంన్యూస్) నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్ల వద్ద ఆహ్లాదకరమైన, పరిశుభ్ర వాతావరణం అందించేందుకు అక్షయపాత్ర, జియంసి సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం ఆర్టీఓ కార్యాలయం రోడ్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్ల పరిసరాలు పచ్చదనంతో ఉండేలా చర్యలు తీసుకోవాలని అక్షయపాత్ర, జిఎంసి సిబ్బంది ఆదేశించారు. ఫ్లోర్, నీటి వసతి, లైట్లు వంటి మౌలిక వసతులకు సంబంధించి సమస్యలు రాకుండా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను, జిఎంసి నుండి కేటాయించబడిన నోడల్ అధికారులు రోజు పర్యవేక్షణ చేయాలన్నారు

## ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి.

విజయవాడ ( తాడేపల్లి) లక్ష్యం ప్రతినిధి మైలవరం డిసెంబర్ 6వైయస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వైయస్సార్సీపి ఎన్నారై విభాగం కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఈరోజు మంగళవారం తాడేపల్లి లోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో కలిసి,2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని... నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి



# ఎల్ హెచ్ ఆర్ డిగ్రీ కళాశాలలో కనుల పండుగగా సంస్కృతిక దినోత్సవం




ఎన్టీఆర్ జిల్లా (లక్ష్యం ప్రతినిధి,) డిసెంబర్ 6. మైలవరండాక్టర్ లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైలవరం నందు ూ౨= జుశూూ 2ఖ26 సంప్రదాయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల నిర్మాత మరియు దాత డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి విచ్చేశారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ పి రంగారావు మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో కూడా ఇటువంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. మారుమూల పల్లె ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయటానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. హనిమి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందరికి చదువు రాదు. అటువంటి వారికి లలిత కళలు జీవితానికి భరోసా కలిగిస్తాయన్నారు. పుస్తకాల్లో కేవలం పరోక్ష జ్ఞానం మాత్రమే ఉంటుందని అదే ఇక్కడ ప్రదర్శించిన వర్కింగ్ మోడల్స్ చిత్రలేఖనాలు ఫుడ్ స్టాల్స్ ప్రత్యక్ష జ్ఞానాన్ని కలగజేస్తాయన్నారు. మరో ఆత్మీయ అతిథి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు జరిగే పాఠ్యాంశాలకు భిన్నంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం విద్యార్థులు ఎంతో సంతోషానికి పొందుతాయన్నారు విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి కళలు వెలుగులోకి వస్తాయన్నారు. విద్యార్థులు వ్యసనాలకు దూరం చేయడానికి ఇటువంటి సంప్రదాయ దినోత్సవాలు దోహదపడతాయన్నారు. కల్చరల్ క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ మెండా దేవానంద్ కుమార్ మాటాడుతూ విద్యార్థులకు జీవన నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆసక్తితో కుతూహలంతో అద్భుతమైన పెయింటింగ్స్ వేశారన్నారు. కళాశాల భవన సముదాయాన్ని సుందర కళాకాండముగా విద్యార్థులకు విద్యార్థులు రూపొందించారు. వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేయుట ద్వారా విద్యార్థులకు అమ్మకం, సరుకుల కొనుగోలు, లాభనష్టాలు, రూపాయి సంపాదన మొదలైన వాటిలో ప్రాథమిక అవగాహన కలిగిందన్నారు. భవిష్యత్తులో ఉద్యోగాలు సంపాదించలేకపోయినా తమ కాళ్ళ మీద ఏదో వ్యాపారం చేసుకుని బతికే విధంగా భరోసా ఇవ్వడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతోనూ స్టాల్స్ తోను అలరించారు. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారన్నారు.

# సీఎం సహాయనిధితో పేదలకు ఆపన్నహస్తం.

## -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, 06.01.2026. లక్ష్యం ప్రతినిధి**

అనారోగ్యానికి గురై కష్టాలలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి ఆపన్నహస్తంగా నిలుస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ఎల్.ఓ.సిలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు లబ్దిదారులకు మంగళవారం అందజేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ విజయవాడ రూరల్ మండల పరిధిలో 7 గురికి రూ.3.97 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలోని 5 గురికి రూ.2.36 లక్షలు తాజాగా మంజూరు అయినట్లు స్పష్టం చేశారు. తాజాగా మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు1485 మందికి రూ.12.29 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేసినట్లు వెల్లడించారు. తాజాగా నియోజకవర్గంలో 79 మందికి రూ.87 లక్షల సీఎంఆర్ఎఫ్ మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిలో 38 మందికి రూ.21.20 లక్షలు రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు కాగా, 41 మందికి రూ.65.80 లక్షలు ఎల్.ఓ.సీల రూపంలో మంజూరు అయినట్లు వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకుని అందరూ ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఉత్తమ కార్యకర్తగా ప్రసంశ పత్రం పొందిన వీరాస్వామిని ఘనంగా సత్కరించి, ప్రత్యేకంగా అభినందించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ సహకార సంఘం ఉద్యోగుల రిలే దీక్షలు




మైలవరం, జనవరి 6: ( లక్ష్యం ప్రతినిధి): దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న న్యాయమైన తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ఉద్యోగులు మంగళవారం కృష్ణాజిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ మైలవరం బ్రాంచ్ ఎదుట రిలే నిరాహార దీక్షలకు దిగారు. గత కొన్ని రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని దశలవారీగా ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో సహకార సంఘ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం మైలవరం మండలంలోని ఏడు సహకార సంఘాల ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలకు దిగారు. ఉదయం 10 గంటల నుండి సిబ్బంది రిలే నిరాహార దీక్షలలో కూర్చున్నారు. ప్రభుత్వంపై ఎటువంటి భారం పడని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న, న్యాయమైన తమ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలో నినాదాలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి సానుకూలంగా తమ డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలు ఈనెల తొమ్మిదవ తేదీ వరకు కొనసాగుతాయని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు అవసరమైతే రైతులతో కలసి తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలలో మైలవరం మండలంలోని మైలవరం, వెల్వడం, తోలుకోడు, చంద్రాల, చంద్రగూడెం, పుల్లూరు, మొర్సుమిల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమం



తెనాలి జనవరి 06 (లక్ష్యం న్యూస్) స్థానిక పినపాడు ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఆశాడే కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ పరిశపోగు హనోక్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా డాక్టర్ పరిశపోగు హనోక్ బాబు మాట్లాడుతూ ఏఎన్ఎంలు క్షేత్రస్థాయిలో గర్భిణీ స్త్రీల నమోదును సత్వరమే రిజిస్టర్ చేసి వారికి మేలైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. గర్భిణీ స్త్రీలతో పాటు చిన్నారులకు కూడా వ్యాధి నిరోధక టీకాలను నిర్దేశించిన సమయాలలో తప్పక అందించాలన్నారు. పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది నీటి నిల్వలను పరిశీలించి సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. దోమల లార్వాలను నివారించుటలో ప్రజల యొక్క సహకారము ఎంతైనా అవసరమన్నారు. పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీ కంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ చెక్,క్లీన్, కవర్ అనే మూడు విధానాలను అవలంబించాలని,నీటి నిల్వల్లో మడ్డి ఆయిల్ కానీ,తీసివేసిన వంటనూనెను కానీ వేసినచో లార్వాలు నిర్వీర్యమైపోతాయన్నారు.దోమల వలన మలేరియా, ఫైలేరియా ,డెంగ్యూ, చికెన్ గునియా , మెదడువాపు వ్యాధులు వస్తాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విద్యా బోధన చేయాలన్నారు. మలేరియా సూపర్వైజర్ దీపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే నిర్వహిస్తూ వెక్టార్ హైజిన్ యాప్ ను ఆరోగ్య కార్యదర్శులు పరిశీలించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సంధ్యారాణి , స్టాఫ్ నర్స్, డిఇఓ గోపాలకృష్ణ , ల్యాబ్ టెక్నీషియన్ సుధీర్ , ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రోన్ల ద్వారా చెరువులు, ఖాళీ స్థలాల్లో పరిశుభ్రత చర్యలు



గుంటూరుజనవరి 6 (లక్ష్యం న్యూస్) నగరంలో చెరువులు, ఖాళీ స్థలాల్లో దోమలు పెరగకుండా ప్రత్యేకమైన డ్రోన్ల ద్వారా కీమోఫాస్ లిక్విడ్ ని స్ప్రే చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నల్లచెరువులో యాంటీ లార్వా యాక్టివిటిలో భాగంగా డ్రోన్ ద్వారా చేస్తున్న స్ప్రేయింగ్ ని పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వార్డ్ ల వారీగా ఉన్న చెరువులు, పెద్ద ఖాళీ స్థలాల్లో యాంటీ లార్వా యాక్టివిటిని మ్యాన్యువల్ గా చేయడానికి వీలు లేని ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా కీమోఫాస్ లిక్విడ్ ని స్ప్రే చేస్తున్నామన్నారు. జిఎంసి మలేరియా విభాగం ఆధ్వర్యంలో పిన్ పాయింట్ గా గుర్తించిన ప్రాంతాల్లో స్ప్రే చేయించాలని బయాలజిస్ట్ ని ఆదేశించారు. అనంతరం నల్లచెరువు వాకింగ్ ట్రాక్ ని పరిశీలించి, ట్రాక్ అభివృద్ధి పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పనులను వేగంగా చేపట్టాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ ప్రగతి నగర్ లో స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలించి, రాకపోకలకు వీలుగా వారు కోరిన రోడ్ నిర్మాణంకు చర్యలు తీసుకోవాలన్నారు. చుట్టగుంట దగ్గర జరుగుతున్న మేజర్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి, పనులను త్వరితగతిన జరిగేలా పర్యవేక్షణ చేయాలని డిఈఈని ఆదేశించారు.పర్యటనలో కార్పొరేటర్లు జ్యోతి పద్మజ, నిమ్మల వెంకటరమణ, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ హనీఫ్, బయలాజిస్ట్ రాజు నాయక్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మంత్రి గారికి ఘనస్వాగతం పలికిన ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



ఎన్టీఆర్ జిల్లా, గొల్లపూడి, (లక్ష్యం ప్రతినిధి,,)06.01.2026.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో గౌరవ ఆర్ అండ్ బి శాఖ మంత్రి వర్యులు బీసీ జనార్ధనరెడ్డి గారికి ఘనంగా స్వాగతం పలికిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) తదితరులు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుంటాం

## బి పి ఎస్ ను సద్వినియోగం చేసుకోండి

### మున్సిపల్ కమిషనర్ వేణు బాబు



మాచర్ల లక్ష్యం ప్రతినిధి : బిపిఎస్ గడువు ముగిసిన అనంతరం అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ డి వేణుబాబు హెచ్చరించారు. మంగళవారం కమిషనర్ వేణు బాబు తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బిపిఎస్ స్కీం క్రింద తమ నిర్మాణాలను క్రమబద్ధీకరించాలని, సమర్పించిన ప్లాన్ లను ఆమోదించాలని 23 దరఖాస్తు లు అందినట్లు తెలిపారు. వీటిలో మూడు దరఖాస్తులకు తగిన రుసుము చెల్లించిన నేపథ్యంలో వారికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. సచివాలయాల పరిధిలో మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మాణాలు చేసిన అందరికీ నోటీసులు ఇస్తున్నట్లు వివరించారు. నోటీసులు అందుకున్న వారు ప్రభుత్వం ప్రకటించిన బి పి ఎస్ స్కీము ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన అన్ని డాక్యుమెంట్స్ తో దరఖాస్తు చేసిన వారికి తగిన రుసుము చెల్లించిన వెంటనే మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో వెంటనే అనుమతులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. ఎల్ఆర్ఎస్ స్కీం క్రింద 54 అర్జీలు అందినట్లు వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే తదుపరి కఠిన చర్యలు తప్పమన్నారు.

# అంధుల దైవం లూయిస్ బ్రెయిలీ

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

అంధుల దైవం లూయిస్ బ్రెయిలీ అని మున్సిపల్ కమిషనర్ వేణు బాబు అన్నారు. మాచర్ల పురపాలకసంఘ కార్యాలయం నందు లూయిస్ బ్రెయిలీ వర్ధంతిని పురస్కరించుకొని బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ డి. వేణు బాబు మాట్లాడుతూ అంధుల పట్ల ప్రతి ఒక్కరూ మంచి భావన కలిగి ఉండాలని, వారిని సమాజంలో సమాన హక్కులతో గౌరవించాలని తెలిపారు. లూయిస్ బ్రెయిలీ అంధుల కోసం రూపొందించిన బ్రెయిల్ లిపి వారి విద్య, జీవనోపాధి మరియు స్వావలంబనకు మార్గం చూపిందని ఆయన పేర్కొన్నారు. దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ చాంద్ బాషా, మునిసిపల్ ఇంజనీర్ రాజు రాఘవేంద్ర, జిల్లా అందుల ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడు కోలా కోటేశ్వరరావు, మునిసిపల్ అధికారులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ వేణు బాబు

## రక్షణ సైన్యం చర్చికి లక్ష రూపాయల సహాయం



కొల్లిపర జనవరి 06 (లక్ష్యం న్యూస్)కొల్లిపర గ్రామ పరిధిలోని ఎస్సీ కాలనీ నందు రక్షణ సైన్యం చర్చి అభివృద్ధి పనుల నిమిత్తం లక్ష రూపాయల సహాయాన్ని అందించిన మాజీ ఎంపీటీసీ భీమవరపు కోటిరెడ్డి(లంక) ఈ సందర్భంగా రక్షణ సైన్యం పాస్టర్ జాన్ మార్క్, ప్రమీల రాణి మరియు సంఘ పెద్దలు ఆయనకు శాలువాతో పూలమాలలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, పోతురాజు, బసవయ్య వెంకటేశ్వరరావు, ఎస్.కె రఫీ పాల్గొన్నారు.

## పశ్చిమలో మహిళా గ్రీవెన్స్ డే పశ్చిమలో మహిళా గ్రీవెన్స్ డే



గుంటూరు జనవరి 6 (లక్ష్యం న్యూస్) పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో "మహిళా గ్రీవెన్స్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు తమ వ్యక్తిగత, కుటుంబ, ఆర్థిక, సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవిమాట్లాడారు.మంగళవారం పశ్చిమ టీడీపీ కార్యాలయం మహిళలతో కళకళలాడుటుదన్నారు. మహిళా గ్రీవెన్స్‌ను పూర్తిగా ఓపెన్ వేదికగా నిర్వహిస్తూ, మహిళలు నేరుగా వచ్చి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. వచ్చిన ప్రతి సమస్యపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ, సాధ్యమైన పరిష్కారాలు, అవసరమైన వర్క్, ఫాలోఅప్‌ను చేపడుతున్నామన్నారు.మహిళలకు ఒక ఊరట కలిగించడమే కాదు, సమస్యలు పరిష్కరించి వారికి ఆనందం ఇవ్వడమే మా లక్ష్యం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.పశ్చిమ నియోజకవర్గంలో మహిళలు సమస్య రహితంగా, ఆర్థికంగా బలంగా, గౌరవంగా, స్వావలంబనతో ముందుకు సాగాలి అనే సత్సంకల్పంతో ఈ మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించామని, మహిళలు అందరూ ఈ గ్రీవెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు

## సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందజేసిన:- మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట జనవరి - 06 (లక్ష్యం న్యూస్):- ప్రభుత్వం నుంచి అనారోగ్య బాధితులకు మంజూరైన సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని పట్టణంలో ఉన్న తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయం నందు మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం ఉదయం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు కూటమి నాయకులతో కలిసి 45 మందికి రూ.36.49 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల్ని స్వయంగా అందించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## పెద్దవడ్లపూడి గ్రామంలో 10,00,000/- రూపాయల ఎల్ ఓ సి చెక్కు పంపిణీ

### మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు

**మంగళగిరి జనవరి 06 ( లక్ష్యం న్యూస్)**

పెదవడ్లపూడి గ్రామంలో మంత్రి నారా లోకేష్ చొరవతో ఎల్ ఓ సి చెక్కును టిడిపి నాయకులు అందజేశారు. పెదవడ్లపూడి గ్రామానికి చెందిన సుంకర ఉమామహేశ్వరరావు కు రూ 10,00,000/ పది లక్షల రూపాయల చెక్కును, టిడిపి నాయకులు అందజేశారు. ఎల్ ఓ సి చెక్కు అందుకున్న లబ్ధిదారులు మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. చెక్కు అందజేసిన వారి లో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, కనపాల సాగర్,గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు నడపన దుర్గారావు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరావు, చింతల ఏడుకొండలు, మొద్దుకూరి రమేష్ బాబు, షేక్ బాజీ షైదా, పెనుముచి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# స్పెషల్ సిఎస్ దృష్టికి సమస్యలు - కలెక్టర్

బాపట్ల బ్యూరో జనవరి 6 లక్ష్యం న్యూస్
కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఎదుర్కొంటున్న సమస్యలతోపాటుగా మరికొన్ని సమస్యలను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ప్రత్యేక చీఫ్ సెక్రటరీ దృష్టికి వీక్షణా సమావేశంలో తీసుకు వెళ్ళటం జరిగింది. వివరాల్లోకి వెళితేకుల ధ్రువీకరణ పత్రాలను సుమోటోగా తీసుకుని విచారిస్తున్నామని జిల్లా కలెక్టర్ స్పెషల్ సిఎస్ దృష్టికి తీసుకువెళ్లారు. రాజధాని అమరావతి నుంచి డబ్ల్యూ ఆర్ డి స్పెషల్ సి ఎస్ డి సాయి ప్రసాద్, సి సి ఎల్ ఏ చీఫ్ కమిషనర్ జయలక్ష్మి కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో రెవెన్యూ అంశాలపై వీక్షణ సమావేశం నిర్వహించారు. కుల ధ్రువీకరణ పత్రాల కొరకు ప్రజలు భవిష్యత్తులో ఇబ్బందులు పడకుండా విచారించిన తదుపరి ఆన్ లైన్ లో నిక్షిప్తం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలో మూడు లక్షల 94 వేల 172 మంది ధ్రువీకరణ పత్రాలను సుమోటోగా విచారించి ప్రభుత్వ వెబ్ సైట్ లో నిక్షిప్తం చేశామన్నారు. మూడు లక్షల 25 వేల 834 మంది కుల ధృవీకరణ పత్రాల విచారణ పూర్తికాగానే ఆమోదించినట్లు తెలిపారు. మిగిలిన వాటి విచారణ త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. తద్వారా కుల ధ్రువీకరణ పత్రాల కావలసినవారు అంతర్జాలంలో ఎప్పుడైనా పొందేలా వెసులుబాటు ఉంటుందన్నారు. జిల్లాలో నిర్వహించిన విచారణ ప్రక్రియను స్పెషల్ సిఎస్ కు కలెక్టర్ వివరించారు. రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలన్నిటిని నిశితంగా పరిశీలించి, పరిష్కరించాలని కలెక్టర్లను డబ్ల్యూ ఆర్ డి స్పెషల్ సి ఎస్ డి సాయి ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. పునరావృతం అయ్యే అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాల నిర్వహణ బాధ్యత ఆర్డిఓలదేనన్నారు. ప్రతిరోజు ఈ కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణపై ఆర్డీవోలు సమీక్షించుకోవాలన్నారు. రెవిన్యూ దస్త్రాల డిజిటలైజేషన్ ప్రక్రియ, రీ సర్వే, ఆర్ ఓ ఆర్




పట్టాల సమస్యల పరిష్కారం, ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుంచి వస్తున్న స్పందన, అభిప్రాయాలు అనుకూలంగా ఉండేలా అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, కలెక్టరేట్ కోఆర్డినేషన్ పర్యవేక్షకులు షేక్ షఫీ, ఈ డి ఎం కుమార్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.

# యువనేత నారా లోకేష్ స్ఫూర్తిగా ముందుకు సాగుతాం

**- గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు**
**- ఎం పి ఎల్ -4 సీజన్ క్రికెట్ పోటీల సందర్శన**

మంగళగిరి జనవరి 06 ( లక్ష్యం న్యూస్)యువనేత నారా లోకేష్ స్ఫూర్తితో ముందుకు సాగుతామని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ ,విద్యాశాఖాల మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళగిరిలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (భోగి ఎస్టేట్స్) లో ఎం పి ఎల్ -4 సీజన్ క్రికెట్ పోటీలు ఉల్లాస భరితంగా కొనసాగుతున్నాయి. మంగళవారం 17వ రోజు క్రికెట్ పోటీలను తిలకించేందుకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, స్టేడియం నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. తొలుత క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ గారు ఆధ్వర్యంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల వివరాలతో రూపొందించిన గ్యాలరీని తిలకించారు. అనంతరం కొద్దిసేపు క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు. మ్యాచ్ విరామ సమయంలో క్రికెట్ పిచ్ ను పరిశీలించి కాసేపు ఎమ్మెల్యే వెంకటరాజు సరదాగా క్రికెట్ ఆడారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటరాజు మీడియాతో మాట్లాడుతూ... మంగళగిరి నియోజకవర్గంలో ప్రియతమ యువ నాయకులు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే వీటితో పాటు మంగళగిరి నియోజకవర్గంలో యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలను నిర్వహించడమే కాకుండా పెద్ద మొత్తంలో నగదు బహుమతులను అందించడం గొప్ప విషయమని కొనియాడారు. నారా లోకేష్ గారు నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని తమ నియోజకవర్గంలోనూ యువతను ప్రోత్సహించేందుకు ఈ తరహా పోటీలను నిర్వహించుకునేందుకు కార్యాచరణ రూపొందించుకుంటామని పేర్కొన్నారు. నారా బ్రాహ్మణి గారి జన్మదినమైన డిసెంబర్ 21న ప్రారంభమైన ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రియతమ యువ నాయకులు నారా లోకేష్ గారి జన్మదినమైన జనవరి 23 తో ముగుస్తుందన్నారు. ముందస్తుగా నారా లోకేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే వెంకటరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఎంవి సత్యనారాయణ, స్టేడియం నిర్వాహక ప్రతినిధులు ఆకుల ఉమామహేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్




యర్రగుంట్ల భాగ్యారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందచేసిన వెంకట్రావు

మంగళగిరి జనవరి 06 ( లక్ష్యం న్యూస్)
అనారోగ్యంతో బాధపడుతున్న వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైనసిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మంగళవారంఇద్దరికి పంపిణీ చేశారు. తాడేపల్లి పట్టణంలోని 13 వ వార్డ్ కి చెందిన చంద్ర మౌళి సుప్రజా కి 40,350/- వేల రూపాయలు,19 వ వార్డ్ కి చెందిన తుపాకులు వేంకటేశ్వర్లు కి 41360/- వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులను అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు



గోలి శౌరి, తాళ్లూరి శ్రీను,కాటబత్తుని నిర్మల, షేక్ సైదా, మహ్మద్ జేబీ, మదాని జోజమ్మ,19వ వార్డు అధ్యక్షుడు చల్లా రంగయ్య, సైకం సాంబయ్య, కోమరం చిన్న బుచ్చయ్య,



గుడివాడ రాజేష్, కమ్మ పద్మ, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# మనోనేత్ర దినపత్రిక మొదటి 2026నూతన సంవత్సరకెలండర్ ఆవిష్కరణ



(లక్ష్యం ప్రతినిధి మైలవరం డిసెంబర్ 6)
సర్వజన శ్రేయోభిలాషి మైలవరం జమీందర్ శ్రీ ద్వారకా తిరుమలదేవస్థానం చైర్మన్ రాజా సూరానేనివేంకటసుధాకరగారిచేత మనోనేత్ర దినపత్రిక మొదటి 2026నూతన సంవత్సరకెలండర్ ఆవిష్కరణ. నూతనసంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో గడపాలని సిరిసంపదలు తో దేశం విల సిల్లాలని కోరుతూ న్యూస్ పేపర్ మనోనేత్ర ప్రజల ఆకాంక్ష లకు అనుగుణంగా ప్రజల సమస్యలపరిష్కారవేదిక గా ప్రజల కు ప్రభుత్వం కు మధ్య వారధి లావుండి ఉన్నత ప్రమాణాలతో ఎదగా లని రాజా సూరానేని వెంకట సుధాకరరావుఆశీర్వదించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డు సభ్యులు సూరనేని వెంకట నివృత రావు గారు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఇూఖౌజీ )ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బి. వెంకట్రావు గారు, న్యూస్ మనోనేత్ర దినపత్రిక ఎడిటర్ &పబ్లిషర్ మన్నేశ్రీనివాసరావు పాల్గొన్నారు

# ప్రజావ్యతిరేక రాజకీయాలే వైసీపీకి చేటు : ప్రత్తిపాటి

**- జగన్, వైసీపీనేతల తప్పుడు ప్రచారం.. మతిలేని రాజకీయాలు నచ్చకే ఆ పార్టీ శ్రేణులు కూటమి పార్టీలవైపు చూస్తున్నారు.**
**- ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన 20 వైసీపీ కుటుంబాలు.**

చిలకలూరిపేట జనవరి - 06 (లక్ష్యం న్యూస్):-

కూటమిప్రభుత్వ సుపరిపాలనపై సంతోషంగా ఉన్న ప్రజల ఆలోచనలకు విరుద్ధంగా నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నందునే వైసీపీ శ్రేణులు ఆ పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో కూటమిపార్టీల వైపు చూస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. యడ్లపాడు మండలం ఉప్పరపాలెం గ్రామానికి చెందిన పల్లపు పేద వెంకట రాయుడు, పల్లపు కళ్యాణ్ మరియు 20 వైసీపీ కుటుంబాలు మంగళవారం ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో వైసీపీ కార్యకర్తలకు టీడీపీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ సంక్షేమపథకాలు నచ్చే టీడీపీలోకి : వైసీపీ కుటుంబాలుప్రజల ఆలోచనలు, అభిప్రాయాలకు విరుద్ధంగా నియంత్రత్వ పోకడలతో జగన్ చేస్తున్న నీతిమాలిన రాజకీయాలు ఆయనకు, వైసీపీకే చేటు చేస్తున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ ప్రజావ్యతిరేక నిర్ణయాలతో విసిగిపోతున్న ఆ పార్టీ శ్రేణులు, ప్రజలకు మంచిచేస్తున్న కూటమిపార్టీల్లో చేరడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారన్నారు. ఉప్పరపాలెం గ్రామంలో గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చలేదని, ఆ పార్టీకి ఓట్లు వేసి తాము ఎంతో నష్టపోయా మని ఈ సందర్భంగా ఉప్పరపాలెం గ్రామస్తులు ప్రత్తిపాటితో మొరపెట్టుకున్నారు. కూటమిప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రజలందరి సంతోషం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం నచ్చే ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరుతున్నామని పల్లపు పేద వెంకట రాయుడు, పల్లపు కళ్యాణ్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, టీడీపీ జిల్లా రైతు




అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి , గ్రామ నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం







చిలకలూరిపేట, జనవరి - 06 (లక్ష్యం న్యూస్):- శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్సులుగుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, 35వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన రోడ్లు,డ్రైన్లు నోట్ చేసుకొని గ శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ మద్దిబోయిన శివ, తుబాటి శ్రీహరి, కొండా వీరయ్య ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, వడితే అంజి నాయిక్, గట్టుపల్లి మాణిక్యరావు, నరవర్య బాలాజీ, పట్టణ పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి ముస్తఫా, శిఖ నాగరాజు గారు,35 వార్డ్ పార్టీ అధ్యక్షులు ఈదర వెంకట్రావు, కౌన్సిలర్స్ రాయని హరిత, పాములపాటి శివ కుమారి, పోపురి లక్ష్మి,అలా హనుమంతరావు,బచిన రఘు, పొదిలి కాశీయ్య, రాయని శ్రీనివాసరావు, చిన్నపాటి రవి,మానం నారాయణ స్వామి, శ్రీకాంత్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# బాలికను ఒప్పించి - బడిలో చేర్పించి








చీరాల జనవరి 6 లక్ష్యం న్యూస్ మూడు నెలలుగా పాఠశాలకు హాజరుకాని పదవ తరగతి విద్యార్థినీ, వారి తల్లిదండ్రులను ఒప్పించి బడిలో కి తిరిగి మరల చేర్పించిన ఘనత స్థానిక ప్రధానోపాధ్యాయులతో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి డి. శ్రీనివాసరావులకి దక్కుతుంది. వివరాల్లోకి వెళితేచీరాల వాడరేవు జెడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు.పాఠశాల ఆవరణలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల కలిపి సుమారు వెయ్యిమంది విద్యార్థులు ఉన్నట్లు ఆయన గమనించారు. అయితే విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా బాత్రూంలు అందుబాటులో లేవని పేర్కొంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పాఠశాలకు అవసరమైన బాత్రూంలు, వంటశాల (మిడ్డే మిల్ కిచెన్)ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం పదవ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కౌతవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ, మొత్తం 73 మంది పదవ తరగతి విద్యార్థుల్లో ఒక విద్యార్థిని గత రెండు నెలలుగా పాఠశాలకు హాజరు కావడం లేదని, ఆంగ్ల ఉపాధ్యాయుడు పదిసార్లకు పైగా ఆమె ఇంటికి వెళ్లి ప్రోత్సహించిన విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి వివరించారు.దీనిపై వెంటనే స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఆ విద్యార్థినికి కౌన్సిలింగ్ ఇవ్వాలని నిర్ణయించి, ఉపాధ్యాయులతో కలిసి ఆమె ఇంటికి వెళ్లారు. అక్కడ ఆమె లేకపోవడంతో బాబాయి ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులతో చర్చించారు. అనంతరం విద్యార్థినిని పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వగా, రేపటి నుంచి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతానని ఆమె హామీ ఇచ్చింది.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది అన్వేష్, పోలయ్య తదితరులు పాల్గొన్నారు

## వైయస్ జగన్మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి.



**విజయవాడ ( తాడేపల్లి) . (లక్ష్యం ప్రతినిధి )**

మైలవరం డిసెంబర్ 6మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు :వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు మంగళవారం తాడేపల్లి లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి కలిశారు. ఈ.సందర్భంగా...నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు.

## బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

## కృష్ణాజిల్లా పోలీస్





కృష్ణాజిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బందరు డీఎస్పీ సిహెచ్. రాజా గారి ఆధ్వర్యంలో మచిలీపట్నం పట్టణంలోని డిమార్ట్ సెంటర్ (బ్లాక్ స్పాట్) వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బందరు డీఎస్పీ సిహెచ్. రాజా గారు స్వయంగా పాల్గొని వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బందరు పట్టణంలో ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో డిమార్ట్ సెంటర్ ఒకటని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు రోడ్డు దాటుతున్న పాదచారులను ఢీకొట్టడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు గాయపడుతున్నారని తెలిపారు. పట్టణ అభివృద్ధితో పాటు వాహన రద్దీ భారీగా పెరిగిందని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారు చోదకులు సీటుబెల్ట్ ధరించి వాహనం నడపాలని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ నున్న రాజు గారితో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశ్చిమలో 66 మంది

## ఉత్తమ కార్యకర్తలకు ఘన సత్కారం



**గుంటూరు జనవరి 6 (లక్ష్యం న్యూస్)**

పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం (శ్రీనివాసరావుపేట మెయిన్ రోడ్)లో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నుండి వచ్చిన ఉత్తమ కార్యకర్తల ప్రశంస పత్రాలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి చేతుల మీదుగా మంగళవారం కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 66 మంది యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు ఈ ప్రశంస పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించిమాట్లాడారు. తెలుగుదేశం పార్టీలో ఉత్తమ కార్యకర్తలుగా గుర్తింపు పొందడం ఎంతో గర్వకారణమని, పని చేయడమే కాకుండా ఆ పనికి తగిన గుర్తింపు లభించినప్పుడే నిజమైన సార్థకత కలుగుతుందన్నారు. నిర్విరామంగా తెలుగుదేశం జెండాను మోస్తూ, పార్టీ విలువలను కాపాడుకుంటూ సమాజ సేవకు అంకితమై పనిచేస్తున్న ప్రతి నాయకుడికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నుంచి, పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దగ్గర నుంచి వచ్చిన ఈ ప్రశంస పత్రాల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో రావడం ఎంతో శుభపరిణామమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గుంటూరు వెస్ట్ ఇస్ ఆల్వేస్ బెస్ట్“ అని గర్వంగా పేర్కొంటూ, గత ఎన్నికల్లోనే పార్టీ బలం, బలగం ఎంత బలంగా ఉందో చూపించామని గుర్తు చేశారు. ఈ ప్రశంస పత్రాలు అందుకోని వారు ఉత్తమ కార్యకర్తలు కాదనే భావన ఏమాత్రం లేదని స్పష్టం చేస్తూ, 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో నిర్దేశించిన పాయింట్లు సమర్థవంతంగా ప్రజల వరకు తీసుకెళ్లిన వారికే ఈసారి గుర్తింపు లభించిందన్నారు. తెలుగుదేశం పార్టీ జెండా కిందకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఉత్తమ కార్యకర్తలేనని, అదే స్ఫూర్తితో ముందుకు సాగాలనిపిలుపునిచ్చారు. పార్టీలోకి వచ్చిన లక్ష్యం, ప్రజాసేవ అనే భావనను ఎప్పటికీ మర్చిపోకుండా, పార్టీ గౌరవాన్ని, ఔన్నత్యాన్ని కాపాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఉత్తమ కార్యకర్తలుగా గుర్తింపు పొందిన వారికి రెట్టింపు బాధ్యత ఉందని, ఎన్నికల సమయంలోనే కాకుండా ప్రతి రోజు పార్టీ విలువలను తమ ప్రవర్తనతో, మాటలతో ప్రజలకు చాటిచెప్పాలని హితవు పలికారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయం... ఆకస్మిక తనిఖీ - కలెక్టర్










**బాపట్ల బ్యూరో జనవరి 6 లక్ష్యం న్యూస్**

జిల్లా పరిధిలోని పిట్టలవానిపాలెం సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. భూమల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని కలెక్టర్ తెలిపారు. ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలపై ఆరా తీశారు. మంగళవారం ఆ కార్యాలయంలో జరిగిన ఎనిమిది రిజిస్ట్రేషన్ల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్ లో సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించారు. స్లాట్ బుకింగ్, ఆధార్ అనుసంధానంతో డాక్యుమెంట్ల నిక్షిప్తం చేసే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. భూమి మార్కెట్ ధర, ప్రభుత్వ విలువను తెలుసుకొనేందుకు నిజాంపట్నం మండలం మంచి వచ్చిన శ్రీనివాసరావుతో కలెక్టర్ మాట్లాడారు. ఆముదాలపల్లి గ్రామంలో భూమి మార్కెట్ విలువను తెలుసుకోవడానికి రూ.50లను చలానా కట్టినట్లు కలెక్టర్ కు సదరు వ్యక్తి వివరించారు. చలానా ఆధారంగా ఆన్ లైన్ నుంచి జారీ చేసిన ఆ భూమి మార్కెట్ ధర ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం పోర్టల్ ద్వారా జరిగే క్రయవిక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సదరు పట్టా భూముల డాక్యుమెంట్ల ధ్రువీకరణ ప్రక్రియ, అమ్మకందారులు, కొనుగోలుదారుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన, వారి వేలి ముద్రలు, ఐరిష్ నిక్షిప్తం చేసే విధానాలను ఆయన పరిశీలించారు. పిట్టలవానిపాలెం మండలంలో 1957 సంవత్సరంలో ఏర్పాటు చేసిన రిజిస్టార్ కార్యాలయం దస్త్రాలను పరిశీలించారు. రిజిస్టార్ కార్యాలయంలో డాక్యుమెంట్లు, నిల్వ గదిని ఆయన పరిశీలించారు. 1957-58 సంవత్సరాల నాటి దస్త్రాలను ఆయన పరిశీలించారు. సబ్ రిజిస్టార్ డిప్యూటేషన్ పై వెళ్లినప్పటికీ కార్యాలయం సీనియర్ సహాయకులు పఠాన్ హుస్సేన్ ఖాన్ చేస్తున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభతరంగా చేరాలని ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట పీవీపాలెం తహసీల్దార్ వెంకటేశ్వరావు, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## మెరుగైన సమాజ నిర్మాణంలో రోటరిక్లబ్ కీలక పాత్ర

### : రోటరి క్లబ్ గవర్నర్ డా.ఎస్‌వి. రాంప్రసాద్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

స్వార్థం కన్న సేవే మిన్న అనే ప్రధాన లక్ష్యంతో ప్రపంచ వ్యాప్తంగా మెరుగైన సమాజ నిర్మాణంలో రోటరిక్లబ్ కీలకపాత్ర వహిస్తుందని రోటరిక్లబ్ గవర్నర్ డా.ఎస్‌వి. రాంప్రసాద్ తెలిపారు. మంగళవారం మాచర్లలో పర్యటించిన రాంప్రసాద్ రోటరి క్లబ్ మాచర్ల వారు స్థానిక వైభవ్ పంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత 40 సంవత్సరాలలో 25వేల కోట్లు ఖర్చు చేసి రెండు దేశాలు మినహాయించి పోలియో మహమ్మారిని ధరిత్రి నుంచి పూర్తిగా తొలగించి, తిరిగి పోలియో రాకుండా ప్రయత్నిస్తున్న అంతర్జాతీయ సంస్థ రోటరిక్లబ్ అని వివరించారు. 32,000 పైగా క్లబ్బులు, సుమారు 1.2 మిలియన్ సభ్యుల్ని కలిగి ప్రపంచవ్యాప్తంగా ప్రతి గంటకు ఒక సేవా కార్యక్రమం నిర్వహిస్తుందని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పేదలకు జీవనోపాధికి, మహిళల స్వాలంబన కొరకు చేయూత నివ్వటం, పర్యావరణ పరిరక్షణకు చెట్లు నాటటం, గ్యాస్ ఆధారిత ఇస్త్రీ పెట్టెలు అందజేత, విద్యార్థినులకు సైకిళ్లు అందజేత తదితర సేవలు అందిస్తుందని చెప్పారు. చేతులు, కాళ్లు లేని వికలాంగులకు మంగళగిరి రోటరిక్లబ్ వారి ఆధ్వర్యంలో కృత్రిమ చేతులు, కాళ్లు అమరుస్తున్నట్లు పేర్కొన్నారు. పేదలకు విద్య, వైద్యానికి తమ వంతు సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. సమాజసేవకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, అటువంటి వారికి రోటరీక్లబ్ మార్గనిర్దేశం చేస్తుందని వెల్లడించారు. అనంతరం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన వారిని ఘనంగా సన్మానించి, అవార్డులు అందించారు. నూతన సభ్యులను రోటరీక్లబ్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ కొండవీటి రామకోటయ్య, మురహరిరావు,దశరధ్, చెరుకూరి నరసింహారావు, మున్సిపల్ కమీషనర్ వేణుబాబు, పట్టణ సిఐ తురకా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు




మాట్లాడుతున్న రోటరి క్లబ్ గవర్నర్ డా.ఎస్‌వి. రాంప్రసాద్

## కూటమి ప్రభుత్వం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విస్మరించింది

### గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్

**చిలకలూరిపేట,జనవరి - 06,(లక్ష్యం న్యూస్):-**

స్థానిక సుగాలి కాలని నందు మంగళవారం ఉదయం సేవ లాల్ ప్రతిమతో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, ఆయా సామాజిక వర్గాలకు చెందినటువంటి మహా నాయకులకు సంబంధించి జయంతులు,వర్ధన్తులు ప్రకటించినప్పుడు గిరిజన ప్రజల అత్యంత ఆరాధ్య దైవమైన సేవలాల్ మహారాజును మర్చిపోవడం ఎంతవరకు సమంజసం అని పలు ప్రశ్నలు సంధించారు. సామాజిక-మత సంస్కర్త, ఆధ్యాత్మిక గురువు అయిన సేవలాల్ ఫిబ్రవరి 15, 1739న కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో జన్మించి, సమాజంలో అహింస, ప్రకృతి రక్షణ, మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేసి, వారి గిరిజన ప్రజలజీవనశైలిలో సంస్కరణలు తీసుకువచ్చారు, ఆయనను గిరిజన ప్రజలు ఆరాధ్య దైవంగా పూజిస్తారు. ఆయన జయంతిని ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ, మహారాష్ట్ర, చతిస్ ఘడ్, హర్యానా, కర్ణాటక తో పాటు పలు రాష్ట్రాల్లో నిర్వహిస్తారు. ఎంతోమంది గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి చెప్పడమే కాకుండా గిరిజన ప్రజల జీవన అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుని మర్చిపోవడం చాలా బాధాకరమన్నారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం గిరిజన ప్రజలపై క్రిమినల్ ట్రైబ్స్ అని ముద్ర వేసినప్పుడు




విరోచితంగా బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాటం చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. గిరిజన ప్రజలను ఏకధాటిపైకి తీసుకొచ్చి నదీ పరివాహక ప్రాంతాల్లో వ్యవసాయం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని సూచించారు. అలాంటి వ్యక్తిని మర్చిపోవడం కూటమి ప్రభుత్వానికి చెల్లుతుందన్నారు. ఎన్నికల్లో గిరిజన ప్రజల చేత ఓట్లు వేయించుకుని మా జాతీయ నాయకున్ని గుర్తించ లేక పోయారన్నారు. ఈ విధంగా కూటమి ప్రభుత్వం చిన్న చూపు చూడడం ఎంతవరకు న్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులలోని మూఢనమ్మకాలను తొలగించి,జంతుబలి, మతమార్పిడులను వ్యతిరేకించారు, ప్రకృతి, జంతువుల రక్షణకు పిలుపునిచ్చారు. ధైర్యం, క్రమశిక్షణ, నిజాయితీ, బ్రహ్మచర్యాన్ని బోధించారు. అటువంటి మహనీయుల చేసిన కృషిని కీర్తించాల్సింది పోయి గుర్తించలేదంటే గిరిజనుల పట్ల కూటమి ప్రభుత్వానికి కపట ప్రేమ తప్ప వాస్తవం లేదన్నారు. ఫిబ్రవరి 15వ తేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో సేవాలాల్ మహారాజ్ జయంతిని అత్యంత ఘనంగా నిర్వహించకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.రాంబాబు నాయక్ ,రామవతు కుమార్ నాయక్ ,ధనవంతు శ్రీను నాయక్,సపావతు కుమార్,దేశవతు కుమారి బాయి, ఆర్. రామలక్ష్మి బాయి,సపావతు గంగా బాయి,భారతి భాయితోపాటు పలువురు మహిళలు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్తా నర్సింగ్ కళాశాల చైర్మన్ యనమల ఈశ్వర్ గొప్ప వ్యక్తి

**తెనాలి జనవరి 6 (లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )**

మార్తా నర్సింగ్ కళాశాల చైర్మన్ యనమల ఈశ్వర్ మానవత్వం చాటే గొప్ప వ్యక్తులలో ఒకరు. తన కళాశాలలో నర్సింగ్ విద్యార్థినీలను, తన సొంత తోబుట్టువులుగా, ఆదరించి, ఉన్నత స్థితికి తీసుకురావడంలో, కృతకృత్యులు అవుతున్నారు. భగవంతుడు ఆయనకు ఇచ్చిన, ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ అభిమానాలను చూపించి, అందరి వద్ద ఆదరణ పొందారు. ఈ క్రమంలో ఈశ్వర్ కుమార్తె కు,గీతం యూనివర్సిటీలో డెంటల్ డాక్టర్ గా ఫ్రీ సీటు రావడం జరిగింది. కుమార్తెను విశాఖపట్నంలో కళాశాలలో చేర్చి మంగళవారం ఉదయం తెనాలి రావడంతో, సమాచారం తెలుసుకున్న కళాశాల మేనేజర్ గిద్యోను, కళాశాల సిబ్బంది, నేతృత్వంలో మంగళవారం ఈశ్వర్ పుట్టినరోజు కూడా కలసి రావడంతో తెనాలి నారాకోడూరు రోడ్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ఆయనపై తమకున్న ప్రగాఢ





అభిమానాన్ని చాటుకున్నారు.

జర్నలిస్టులు మల్లవరపు ప్రసాద్, గుమ్మడి ప్రకాష్ రావు, శాలువా,పూల బొకేలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా చైర్మన్ ఈశ్వర్ మాట్లాడుతూ, తన రెండవ కుమార్తెను కూడా డాక్టరేట్ చదివించి, తమ కళాశాలలోనే, మానవీయ విలువలతో, అతి తక్కువ ఖర్చుతో, వైద్యం అందిస్తామని, ఇది తన జీవిత ఆశయమని, అన్నారు.



## న్యాయవాది గుర్రం రామారావుకు ఘన సన్మానం

**మంగళగిరి జనవరి 06 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరి న్యాయవాది గుర్రం రామారావును కోర్టు ఆవరణలో మంగళగిరి బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఫిబ్రవరి 13న జరిగే ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల నామినేషన్ ఫీజును బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూ.1.25 లక్షలుగా నిర్ణయించిందని తెలిపారు. ఈ ఫీజు సామాన్య న్యాయవాదులకు అందనంత దూరంలో ఉందని పేర్కొన్నారు. నామినేషన్ ఫీజును తగ్గించాలని కోరుతూ మంగళగిరి న్యాయవాది గుర్రం రామారావు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా, వాదనలు విన్న హైకోర్టు నామినేషన్ ఫీజును రూ.50 వేలకి తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. సామాన్య న్యాయవాదుల ప్రయోజనాల కోసం పోరాడి ఈ ఘనత సాధించిన న్యాయవాది గుర్రం రామారావును ఈ సందర్భంగా అభినందిస్తూ, ఆయన సేవలను ప్రశంసించారు.

# అనధికార నిర్మాణాల క్రమ బద్ధీకరణపైఅవగాహన సమావేశం.

## ఎం.పీ.డీ.వో వి.హేమలతాదేవి




**యడ్లపాడు,జనవరి - 06 (లక్ష్యం న్యూస్):-** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం అనధికార లేఅవుట్లు, ప్లాట్లు మరియు భవన నిర్మాణాల క్రమబద్ధీకరణపై అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వి.హేమలతాదేవి అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో తేదీ 01.01.1985 నుండి 31.08.2025 వరకు నిర్మించబడిన అనధికారభవనాలు, లేఅవుట్లు మరియు ప్లాట్లుక్రమబద్ధీకరణకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ , అమరావతి కమిషనర్ అవకాశం కల్పించినట్లు తెలిపారు.ఆ అవకాశాన్ని గ్రామస్తులు,లేఅవుట్ యజమానులు మరియు సంబంధిత భవనయజమానులు పూర్తిగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ క్రమబద్ధీకరణ ద్వారా గృహ నిర్మాణాలకు చట్టబద్ధత లభించడంతోపాటు,భవిష్యత్‌లో రుణ సదుపాయాలు మరియు ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు పొందడానికి సులువు అవుతుందని ఆమె వివరించారు. ఈ సమావేశంలో ఏపీ సి ఆర్ డి ఏ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు, ఫీజు విధానం గురించి సవివరంగా వివరణ ఇచ్చారు. అలాగే, డిప్యూటీ ఎంపీడీవో ఎస్.కే. జాకీర్ హుస్సేన్, మండల గ్రోత్ ఆఫీసర్ పి.నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గన్నారు.ఈ సమావేశం ద్వారా మండల స్థాయిలో క్రమబద్ధీకరణ కార్యక్రమం వేగవంతం చేయడం, గ్రామస్థాయిలో ప్రజలలో అవగాహన పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

# ఆలపాటి వంతెన పై మరమ్మతులు

## - రాకపోకలు బంద్

## - పెరిగిన ట్రాఫిక్ కష్టాలు





**తెనాలి జనవరి 6 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )** ఆంధ్రా ప్యారీస్ తెనాలి , ట్రాఫిక్ కష్టాల్లో ఇరుక్కుపోయింది. ప్రజానీకం తెనాలి పట్టణంలోకి వచ్చి ఇళ్లకు చేరుకోవాలంటే, అష్ట కష్టాలు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ఎక్కడ ముంచుకు వస్తుందో అని, ట్రాఫిక్ భయంతో విలవిలాడుతున్నారు. కొత్తగా ఇప్పుడు ఆలపాటి వారధి మరమ్మత్తులు కారణంగా, పనులు ప్రారంభించి రాకపోకలు మూసివేశారు. దీంతో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగిపోయి, కష్టాల కొలిమిలా మారిపోయింది. వాహనాలు ఎక్కడికి అక్కడ ఇరుక్కుపోయి, ట్రాఫిక్ లో నుంచి ఛేదించి బయటకు రాలేకపోతున్నారు. పట్టణంలోకి వెళ్లాలంటే, పద్మవ్యూహంలో అడుగుపెట్టినట్టే ఉంటుంది. ముందస్తు సమాచారం లేకుండా అధికారులు, నిర్లక్ష్యం వహించారని ఆరోపణలు వినపడుతున్నాయి. సాయిబాబా గుడి వద్ద, మార్కెట్ సెంటర్లో, సైన్ బోర్డులు తొలగించి, రణరంగ్ చౌక్ వద్ద సిమెంటు దిమ్మలు, తీసివేస్తే తప్ప, ట్రాఫిక్ అదుపులో ఉండే పరిస్థితి లేదని, ప్రజానీకం అంటున్నారు. అధికారులు తగు చర్యల ద్వారా, ట్రాఫిక్ కష్టాల నుండి ప్రజలను గట్టెక్కించాలని, ప్రజానీకం కోరుతున్నారు.

# గత పాలకుల అవినీతి చీడతో స్వయం సహాయక సంఘాల ప్రతిష్ట మసకబారకూడదు : ప్రత్తిపాటి

- అన్యాయంగా కాజేసిన మహిళా సంఘాల సొమ్ము రికవరీతో పాటు, బాధ్యుల్ని చట్టపరంగా కఠినంగా శిక్షిస్తాం : ప్రత్తిపాటి.
- చంద్రబాబు మానసపుత్రికలైన డ్వాక్రా, మెప్మా సంఘాల పవిత్రత, విశ్వసనీయత కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది : ప్రత్తిపాటి.
- ప్రభుత్వ, ప్రజల పండుగైన సంక్రాంతి శోభ, పల్లెలతో పాటు, పట్టణంలోనూ వెల్లివిరియాలి : ప్రత్తిపాటి.
- సంక్రాంతి, కొండవీడుకోట ఉత్సవాలు, శివరాత్రి వేడుకలతో నియోజకవర్గమంతా సందడే : ప్రత్తిపాటి.
- అనధికార లే అవుట్లతో పట్టణాభివృద్ధికి విఘాతం : ప్రత్తిపాటి.
- సంక్రాంతి సంబరాల నిర్వహణ, పట్టణాభివృద్ధిపై మున్సిపల్ తదితర విభాగాల సమీక్ష సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట, జనవరి- 06 (లక్ష్యం న్యూస్):-** ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రికలైన డ్వాక్రా, మెప్మా స్వయం సహాయ సంఘాలకు గత ప్రభుత్వంలో సోకిన అవినీతి చీడ విషయంలో కూటమిప్రభుత్వం సీరియస్ గా ఉందని, తప్పుచేసిన వారి నుంచి అవినీతిసొమ్ము రికవరీ చేయడంతోపాటు, చట్టపరంగానే వారిని శిక్షిస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు.ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాల నిర్వహణ ఏర్పాట్లు, అక్రమ నిర్మాణాలు, లే అవుట్లు, పట్టణపరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంగళవారం ఆయన మున్సిపల్, పంచాయతీ సంబంధిత విభాగాలతో మున్సిపల్ కౌన్సిల్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**ప్రజల భాగస్వామ్యంతో సంక్రాంతి సంబరాల్ని విజయవంతం చేయండి**

పల్లె పండుగ అయిన సంక్రాంతిని పట్టణ ప్రజలు కూడా సంతోషంగా జరుపుకునేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. పట్టణంలో కూడా సంక్రాంతి సంబరాలు ప్రజలభాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు.

**స్వయం సహాయక సంఘాల పవిత్రత, విశ్వసనీయత కాపాడాల్సిన బాధ్యత అందరిదీ**

డ్వాక్రా, మెప్మా స్వయం సహాయక సంఘాల పవిత్రత, విశ్వసనీయత కాపాడాల్సిన బాధ్యత అధికారులతో పాటు, సభ్యులపైనా ఉందని, ప్రజల్లో, వ్యవస్థల్లో సంఘాలకున్న మంచిని కాపాడాల్సిన బాధ్యత సభ్యులపైనా కూడా ఉందన్నారు. సంఘాల అవినీతిపై ప్రత్యేక దృష్టి పెట్టి, వాటికి పూర్వ వైభవం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సహా, ఇతర ఉన్నతాధికారుల్ని కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు.

**అనధికార లే అవుట్లతో పట్టణాభివృద్ధికి విఘాతం**

బీ.పీ.ఎస్, ఎల్.ఆర్.ఎస్ నిబంధనల పరిధిలోనే పట్టణంలో నిర్మాణాలుండాలని, అలానే ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై సంబంధిత సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్న ప్రత్తిపాటి, పట్టణ పరిధిలో వేసే లే అవుట్లన్నీ చట్టపరంగా, నిబంధనలకు అనుగుణంగా ఉండాల్సిందేనని, ప్రజల్ని మోసగించి డబ్బులు కాజేసి తప్పించుకు తిరుగుతాం అనుకునే వారిని ఉపేక్షించబోమని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. అనధికార లే అవుట్ల వల్ల పట్టణాభివృద్ధికి విఘాతం కలుగుతోందన్నారు. మార్చిలోపల ఎట్టిపరిస్థితుల్లో టిడ్కో గృహాల్లో అన్ని పనులు పూర్తికావాల్సిందేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. అలానే లబ్ధిదారులు అందరూ మార్చినాటికి ఇళ్లల్లో నివాసముండాల్సిందేనని, గృహాల్లో నివాసముండనివారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ప్రత్తిపాటి ఆదేశించారు. పారిశుధ్యం విషయంలో మున్సిపల్ సిబ్బంది పనితీరు ఇంకా మెరుగుపడాలని, ముఖ్యంగా పండుగలు, వర్షాల వేళ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీలు, కౌన్సిలర్లతో ప్రభుత్వానికి అనవసరమని, అభివృద్ధి, ప్రజాసంక్షేమం, పారిశుధ్య నిర్వహణే ముఖ్యమని తేల్చిచెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని 38 వార్డుల్లోని ప్రజల బాగోగులే తమకు ముఖ్యమన్నారు.

**గతపాలకుల్ని ఊళ్లలోకి అడుగుపెట్టనివ్వకూడదు.**

గత పాలకులు కేవలం స్వప్రయోజనాలకోసమే పసుమర్రు, మానుకొండవారిపాలెం, గణపవరం గ్రామాల్ని మున్సిపాలిటీలో విలీనం చేశారన్న ప్రత్తిపాటి, వారి నిర్వాకంతో మూడు గ్రామాలు అభివృద్ధికి దూరమయ్యాయన్నారు. కూటమిప్రభుత్వంలో ఆ గ్రామాల అభివృద్ధిపై దృష్టిపెట్టి, తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్ సమస్యల్ని పరిష్కరించామన్నారు. ప్రజలు అప్పటికి, ఇప్పటికీ వ్యత్యాసం గమనించి, ఆత్మసాక్షి ప్రకారం ఆలోచించాలన్నారు. గత పాలకులు చేసిన అవినీతి, మోసాల్ని ప్రజలు మరువకూడదని, వారిని అసలు ఊళ్లలోకే అడుగుపెట్టనివ్వకూడదని ప్రత్తిపాటి సూచించారు. సమీక్ష సమావేశంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, మెప్మా పిడి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డీబీయన్ జన్మదిన వేడుకలు...



**మంగళగిరి జనవరి 06 ( లక్ష్యం న్యూస్)** యర్రబాలెం డీబీయన్ కళ్యాణమండపంలో సోమవారం రాత్రి డీబీయన్ గ్రూపు సంస్థల చైర్మన్ దేవతి భగవన్నారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రచ్చబండ ఫ్రెండ్ సర్కిల్ ప్రతినిధులు, ఆర్యవైశ్య ప్రముఖులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరై భగవన్నారాయణకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ ప్రతినిధులు భగవన్నారాయణను గజమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడారు. చిన్న వ్యాపారిగా భగవన్నారాయణ జీవితం ప్రారంభమై స్వయంకృషితో అంచలంచెలుగా ఎదుగుతూ పలు వ్యాపార సంస్థలకు అధిపతిగా ఉండి ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా ఉంటున్నారన్నారు. తమ వ్యాపారాలతో పాటు సమాజంలో పలు సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సంస్థలకు భూరి విరాళాలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు చీదెళ్ల వాసు, నేరెళ్ల లక్ష్మణ, కొలిశెట్టి రాము, మద్దుల శివశంకర్ ప్రసాద్, మేకల మోహనరావు, మాజేటి గోపాలకృష్ణ, భోజనపల్లి తాండవ, పేర్ల కృష్ణ, పసుమర్తి మురళి, మాజేటి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంపై ఐక్యంగా ఉద్యమించాలి



**గుంటూరు జనవరి 6 (లక్ష్యంన్యూస్)** కేంద్రంలో బి.జె.పి నాయకత్వంతో అధికారంలో వున్న ఎన్.డి.ఎ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు పిలుపునిచ్చారు. నేడు 2/7 బ్రాడిపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సి.హెచ్.బాబురావు మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో బి.జె.పి అధికారంలోకి వచ్చాక కార్మిక వర్గం అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 28 కార్మిక చట్టాలను కుదించి 4 కోడ్లుగా మార్చి కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక హక్కులను కాలరాస్తూ చట్టం చేసిందన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు. 2005లో నాటి యు.పి.ఎ ప్రభుత్వం వామపక్షాల వత్తిడి మేరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తెచ్చిందన్నారు. ఆచట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చడమే కాక, చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. కేంద్ర తన బాధ్యత నుండి వైదొలిగి రాష్ట్రాలపై భారాలు మోపే నిర్ణయం చేసిందన్నారు. ఈ విధనాలను ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం కూడా కేంద్రానికి వంతపాడుతూ వారి విధానాలనే కొనసాగిస్తున్నార న్నారు. బి.జె.పి అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక ప్రాంతాలలో మత ఉద్రిక్తతలు పెరుగుతున్నాయన్నారు. సనాతన ధర్మం పేరుతో కాలం చెల్లిన విధానాలనుముందుకుతెస్తున్నారన్నారు. సి పి యం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరిట వేలాది ఎకరాల పంట భూములను సమీకరించి పారిశ్రామిక వేత్తలకు, కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. ముస్లింల అభివృద్ధిక కోసం కేటాయించబడ్డ వక్ఫ్ భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం ఆపాలని కోరారు. సమావేశం అర్హులైఎన పేదలందరికీ ప్రభుత్వం వాగ్ధానం చేసిన విధంగా పట్టణాలలో 2సెంట్లు, గ్రామాలలో 3సెంట్లు ఇళ్ళ స్థలాలిచ్చి ఇంటి నిర్మాణానికి 5లక్షల ఋణం ఇవ్వాలని, గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు, నల్లమడడ్రైఎన్ ఆధునీకరణకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, వక్ఫ్ భూములను ముస్లిం సమాజ అభివృద్ధికి వినియోగించాలని తీర్మానాలు చేసిందన్నారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఎమ్.రవి, బూరుగు వెంకటేశ్వర్లు, ఎన్.భావన్నారాయణ, కె.నళీనికాంత్, జిల్లా కమిటీ సభ్యులు వి.దుర్గారావు, జవహర్‌లాల్, ఎల్.అరుణ, డి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేల్లో నేతలు...

**మహబూబ్ నగర్, జనవరి 6,(లక్ష్యంన్యూస్)** 2025 జనవరి 25 మున్సిపాలిటీ పాలక వర్గం గడువు ముగిసింది. పాలకవర్గం ముగిసిన రోజు నుండి ప్రత్యేక అధికారుల పాలన లో మున్సిపాలిటీ శాఖ పని చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. త్వరలో మున్సిపాలిటీ ఎన్నికలకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాలు జారీ అయ్యాయి. అందులో భాగంగానే ఓటర్ల జాబితా సవరణ ముసాయిదా వంటి కార్యక్రమాలు కూడా వేగవంతం దిశగా పనుల్లో సంబందించిన అధికారులు నిమగ్నమయ్యారు. మున్సిపాలిటీ పీఠం పై తమ పార్టీ జెండా పాగ వేసేందుకు అధికార, ప్రతి పక్ష పార్టీలు ఇప్పటికే ఎత్తులకు పై ఎత్తులను వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఏ వార్డు లో ఏ అభ్యర్థి నిలబడితే గెలుస్తారో వంటి సర్వే చేసే పనిలో అటు అధికార పార్టీ ఇటు ప్రతిపక్ష పార్టీలు నిమగ్నమయ్యారు. ఇప్పటికే సోషల్ మీడియా, అభ్యర్థులకు తెలియని వ్యక్తుల నుండి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు లో గెలుపు గుర్రాల సర్వే ను నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఆర్థికంగా ఉన్నారు అటువంటి వారికీ ఇవ్వడం కన్నా ఆయా వార్డులో అభ్యర్థి ప్రవర్తన, పరిచయాలు, ప్రత్యర్థి కన్నా ఎక్కువ ఖర్చు పెట్టగలడా ఒక వేల పార్టీ నుండి బి ఫామ్ (టికెట్) ఇస్తే గెలుస్తాడా లేదా వంటి విషయాలపై లోతుగా సర్వే చేస్తున్నట్లు సమాచారం. గెలుపు గుర్రాలకు టికెట్ ఇస్తేనే మున్సిపాలిటీపై తమ పార్టీ జెండా పాగ ఉంటుందని ఆ దిశగా నాయకులు ఆలోచిస్తూ అడుగులు వేస్తున్నారు. పార్టీ ని నమ్ముకుని చాలా రోజుల నుండి పార్టీకి సేవ చేస్తున్నాము పార్టీ ఏ పిలుపునిచ్చిన పని చేసాం మా వార్డులో ప్రజల మద్దత్తు పుష్కలంగా ఉంది సంవత్సరం నుండి వార్డు లో వినాయక చవితి, దసరా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, పండుగలు, పబ్బాలు, చావులు ఇలా ఎన్నో కార్యక్రమాలకు హాజరు కావడం తో పాటు ఆర్థిక సహాయకారాలు అందిస్తూ ప్రజల మధ్యలో ఉన్నాము మాకే పార్టీ టికెట్ ఇవ్వాలని నేతల ముందుకు నాయకులతో ఆశావహులు పావులు కదుపుతున్నారు. కొన్ని వార్డు లో అధికార, ప్రతిపక్ష పార్టీలో సైతం ఇద్దరు ముగ్గురు ఆశావహులు వారి వారి ప్రయత్నాలు చేస్తున్నారు.సంవత్సరం నుండి ఎదురు చూస్తున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో తాము కూడా ఫోటీలో ఉన్నామంటూ తమకు మద్దతు ఇవ్వాలని ఇప్పటికే ఆయా వార్డు లో యువత, ముఖ్యులతో ఇప్పటికే ఆశవహులు లోలోపల సమావేశాలను నిర్వహిం చుకుంటున్నారు. ఎలక్షన్ లో నాకు సపోర్ట్ చేస్తే వార్డులో జరుగబోయే అభివృద్ధి పనుల్లో పనులు ఇప్పిస్తా ఎం పని అడిగిన ఖచ్చితంగా చేసి పెడతాను ఇలా లెక్కకు మించి హామీలను ముఖ్యలకు హామీలను సైతం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO